# కర్నూలు | నంద్యాల వార్త

2 ఆగస్టు 2025 | శనివారం | పేజీలు 4


## కిడ్నాప్ కేసు చేదించిన.. పోలీసులు



**కర్నూలు, ఆగస్టు 01, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా, ఉలిందకొండ పోలీసు స్టేషన్ పరిధిలో కల్లూరు మండలం, లక్ష్మీపురం గ్రామం శివారులో స్కంద వెంచర్ లో నివాసం ఉంటున్న తెలుగు సురేష్, తెలుగు విజయలక్ష్మి ల కొడుకు తెలుగు మోక్షిత్, వయస్సు 10 సం.లు లక్ష్మీపురం గ్రామంలో రామక్రిష్ణ విద్య మందిర్ లో 5వ తరగతి చదువుతూ గురువారం స్కూల్ వెళ్ళి సాయంత్రం స్కూల్ నుండి ఇంటికి రాలేదు అని, అతని తల్లిదండ్రుల ఉలిందకొండ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడము జరిగినది. కర్నూలు రూరల్ సీఐ చంద్ర బాబు నాయుడు గారు, ఉలిందకొండ యస్.ఐ. ధనుంజయ విచారించారు. విచారణలో బాగంగా సదరు బాలుడి ఇంటిలోనే నివాసం ఉంటున్న వెలుర్తి మండలం, మల్లేపల్లె గ్రామం నివాసి అయిన మనోహర నాయుడు పైన అనుమానంతో అతని పైన నిఘా పెట్టడం జరిగినది. శుక్రవారం సాయంత్రం మనోహర నాయుడు, కనిపించకుండా పోయిన బాలుడు మోక్షిత్ తో పాటు వెల్దుర్తి రైల్వే స్టేషన్ ఎదురుగా, కృష్ణగిరి టర్నింగ్ నుండి కర్నూలు వచ్చే దారిలో కారులో ఉండగా కనిపెట్టి అతన్ని పట్టుకోవడం జరిగినది. విచారణలో సదరు మనోహర నాయుడు అక్రమ సంబందం కారణంగా బాలుడి తల్లికి తన చెల్లెళ్లతో ఉన్న కుటుంబ సమస్యల కారణంతో, మరియు వారిని భయపెట్టి వారి నుండి డబ్బులు, ఆస్థి ని రాబట్టుకోవాలని ఉద్దేశ్యంతో కిడ్నాప్ చేశాడు. సదరు మనోహర నాయుడి ని అదుపులోకి తీసుకోవడం జరిగినది, కేసు ను కిడ్నాప్ కింద సెక్షన్లు మార్చి అతన్ని కోర్టు వారి ఎదుట హాజరు పరుచనున్నారు.

## ఆఫర్ల పేరుతో.. సైబర్ నేరాలు

**: ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు, ఆగస్టు 01, ప్రభాత వార్త :** శ్రావణ మాసం సేల్ పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆకర్షణీయమైన ఆఫర్లు, డిస్కౌంట్ల పేరుతో వచ్చే సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండాలంటే, తెలియని లింక్‌లను క్లిక్ చేయకూడదని, అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లను పట్టించుకోకూడదని సూచించారు. శ్రావణ మాసం సేల్ అంటూ సైబర్ నేరగాళ్లు ఆకర్షణీయమైన ఆఫర్లతో మోసాలకు పాల్పడే అవకాశం ఉంది. ఈ సందర్భంగా, ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా సైబర్ నేరాల బారిన పడకుండా ఉండవచ్చు. శ్రావణ మాసంలో వచ్చే ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్ల పేరుతో వచ్చే అపరిచిత లింక్‌లను క్లిక్ చేయకూడదు. ఇలాంటి లింక్‌ల ద్వారా మీ వ్యక్తిగత సమాచారం తస్కరించే అవకాశం ఉంది. తెలియని వ్యక్తుల నుండి వచ్చే కాల్స్ లేదా మెసేజ్‌లలో బ్యాంక్ వివరాలు, ఓటీపీలు వంటి వ్యక్తిగత సమాచారం కోరితే, వాటిని పట్టించుకోకూడదు. అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే సంప్రదించాలి: ఏదైనా ఆఫర్ గురించి తెలుసుకోవాలంటే, అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే సంప్రదించాలి. ఇలాంటి మోసాల గురించి కుటుంబసభ్యులు, స్నేహితులకు తెలియజేసి సైబర్ మోసాల బారిన పడకుండా అవగాహన పెంచాలి. సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతుంటారు, కాబట్టి ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ శ్ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.



# రూ.210 కోట్లతో ప్రతిపాదనలు పంపాం..!

- పందికోన రిజర్వాయర్ పెండింగ్ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలను పంపాం
- చెరువులను నింపి త్రాగునీటి సమస్య లేకుండా చేస్తాం..: జిల్లా కలెక్టర్







**కర్నూలు, ఆగస్టు 01 ప్రభాతవార్త ప్రతినిధి:** పందికోన రిజర్వాయర్ కు సంబంధించి పెండింగ్ పనులు చేపట్టేందుకు రూ.210 కోట్లతో ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.. శుక్రవారం పత్తికొండ మండలం దూదేకొండ సమీపంలో ఉన్న పందికోన రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పందికోన రిజర్వాయర్‌కు సంబంధించిన పెండింగ్ పనులు పూర్తి అయితే అదనంగా 40 వేల ఎకరాల భూమికి సాగునీరు అందించగలుగుతామన్నారు.. అదే విధంగా చుట్టుపక్కల గ్రామాల్లో తాగునీటి సమస్యను కూడా తీర్చవచ్చునని తెలిపారు. ఈ అంశం గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళామని కలెక్టర్ తెలిపారు.. జిల్లాలో నిలిచిపోయిన ఆర్డీఎస్, వేదవతి ప్రాజెక్టు పనులను కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందని తెలిపారు... జిల్లాలో హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ వెడల్పు పనులు పూర్తి చేశామని, గతంలో 2100 క్యూసెక్కుల నీటి సామర్థం ఉన్న కాలువను 3500 క్యూసెక్కులు నీటి సామర్థం పెంచేలా వెడల్పు చేయడం జరిగిందని తెలిపారు.. హంద్రీ నీవా నీటితో జిల్లాలోని చెరువులను పూర్తి స్థాయిలో నింపి, త్రాగునీరు సమస్య రాకుండా చేశామన్నారు. గత ఏడాది లాగానే, ఈ ఏడాది కూడా అన్ని చెరువులను నీటి తో నింపి త్రాగునీటి సమస్య లేకుండా చేస్తామని కలెక్టర్ తెలిపారు.. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ పాండురంగయ్య, ఈఈ గుణకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఎన్.ప్రసాద్ రావు, తహసిల్దార్ హుస్సేన్ సాహెబ్, ఎంపిడిఓ కవిత, డిఈఈ, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు..



## కర్నూలు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు..!



**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 1 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవుట్ డోర్ స్టేడియం నందు జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ పోటీలు మాజీ రాజ్యసభ సభ్యులుగొ. టీజీ వెంకటేష్ చేతుల మీదుగా ప్రారంభమయ్యాయి. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ఉత్తమ ప్రతిభ కనబరిచి కర్నూలు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లోటూ టౌన్ సీఐ నాగశేఖర్ డిఎస్డివో భూపతి ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ రామాంజ నేయులు కర్నూలు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ చైర్మన్ హర్షవర్ధన్ గారుకర్నూలు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విక్టర్ అథ్లెటిక్ మీట్ ఇన్చార్జెస్ ఓబన్న లక్ష్మయ్య శ్రీనివాసులు మరియు ఇతర వ్యాయామ ఉపాధ్యా యులు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం అండర్ 14అండర్ 16అండర్ 18అండర్ 20బాల బాలికలకు సెలక్షన్స్ నిర్వహించడం జరిగినది. ఇందులో విజేతలైన అథ్లెట్స్ గుంటూరు జిల్లా బాపట్లలో ఈనెల 8, 9, 10 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్నారు

## జిల్లా ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలమేకు.. మృతి చెందిన శ్రీవాణిపై విచారణ

**- బాలెంత మృతిపై ప్రాథమిక దర్యాప్తు చేసి నివేదిక అందజేసా ్తం**





**పగిడ్యాల, ఆగస్టు 1, ప్రభాతవార్త** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం బీరవోలు గ్రామానికి చెందిన శ్రీవాణి 4నెలల గర ్భవతికి స్కానింగ్ చేయించగా ఆడబిడ్డ అనితేలింది. దీంతో అబార్షన్ చేయించాలనీ నందికొట్కూరులోని ఆర్ఎంపి డాక్టర్ గీతావాణిని సంప్రదించగా అబార్షన్ చేశారు. డిచార్జ్‌చేయడంతో ఇంటికి రావడం అనారోగ్యనికి గురికావడంతో స్థానిక పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి కుటుంబసభ్యులు తీసుకెళ్లారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు స్థానిక వైద్యుడు నిర్ధారించారు. అబార్షన్ చేయడంతో శ్రీవాణి మృతి చెందిన సంఘటన పలువురిని కలిచివేయగా జిల్లాలో సంచలనం సృష్టించి దీంతో జిల్లా యంత్రాంగం నందికొట్కూరులోని ఆర్ఎంపి డాక్టర్ శ్రీవాణి క్లీనిక్‌ను సందర్శించిడం, సమీప ప్రజలను విచారణ చేపట్టారు. పగిడ్యాల ప్రాథమిక కేంద్రంలోని వైద్యసిబ్బందిని, బీరవోలు గ్రామములో మృతురాలి ఇంటిని కాలనీవాసులు విచారించి సమాచారం ఆరాతీయడంలో అధికారులు నిమగ్నమయ్యారు. మృతికి కారణమైన ఆర్ఎపి డాక్టర్ గీతారాణిపై చర్యలు తీసుకోవాలనీ మృతురాలి తల్లి పిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బీరవోలు, పగిడ్యాల ప్రధాన కూడళ్లలో శ్రీవాణి మృతిపై చర్చకొనసాగుతుంది. జిల్లా ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాలమేరకు శ్రీవాణి మృతిపై శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు విచారణ చేపట్టారు. బాలెంత మృతిపై ప్రాథమిక దర్యాప్తు విచారణ చేపట్టి నివేదికను అందజేస్తామనీ జిల్లా ఆరోగ్యశాఖ అదనపు అధికారి డాక్టర్ శారదాబాయి, డిఐఓ డాక్టర్ సుదర ్శన్‌బాబు, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రసన్న లక్ష్మి, డిఈఎంఓ డాక్టర్ రవీంద్రనాయక్ ప్రాథమిక దర్యాప్తు విచారణ చేపట్టారు. పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ కృష్ణమూర్తితో మృతి సంఘటనపై ఆరాతీశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ బీరవోలు గ్రామానికి చెందిన శ్రీవాణికి 4యేళ్లకూతురు, 2యేళ్ల కూతురు ఉన్నారనీ, రెండు దపాలు సిజరింగ్ చేశారనీ. మూడవసారి 4నెలల గర్భవతి అని చెప్పారు. సచివాలయ ఆర్యోసిబ్బంది మాతాశిశుసంరక్షణ కార్డు రిజిస్ట్రేషన్ చేసి అన్‌లైన్‌లో నమోదు చేసి, అమెకు బిపి,సుగర్ రక్తపరీక్షలు చేశారు. జూలై నెల 9వతేదీ పిఎంఎస్ఎంఏ ప్రోగ్రాముకు రావలసిందిగా తెలియజేశారన్నారు. అయితే శ్రీవాణి కుటుంబసభ్ యులు కర్నూలు లోని ప్రైవేటు ఆసుపత్రిలో స్కానింగ్ చేయించగా ఆడబిడ్డని తెలిసింది. నందికొట్కూరులోని ఆర్ఎంపి డాక్టర్ గీతావాణి ఆశ్రయించగా జూలై 28వతేదీ ఆబార్షన్ చేశారు. జూలై 29వతేదీ డిచార్జ చేయడంతో స్వగ్రామమైన బీరవోలు గ్రామానికి చేరుకుంది. ఆస్వస్థతకు గురికావడంతో జూలై 30వతేదీ ఉదయం 9.30గంటలకు పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకొని రావడంలొ శ్రీవాణి ఆరోగ్యపరిస్థితిని పరిశీలించగా మృతి చెందినట్లు వైద్యుడు డాక్టర్ కృష్ణమూర్తి నిర్ధారించారు. పోస్టుమార్టం కోసం నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారి తెలిపారు. శుక్రవారం నందికొట్కూరు లోని గీతారాణి క్లీనిక్‌ను సందర్శించగా క్లీనిక్‌కు తాళంవేసి వెళ్లారనీ స్థానికులు తెలిపారు. స్థానికులను కూడాను విచారించామనీ తెలిపారు. గీతారాణి క్లీనిక్ బోర్డు కూడాను తొలగించారు. శ్రీవాణి మృతిపైన ప్రాథమిక దర్యాప్తు విచారణ పూర్తికాగానే నివేదికను జిల్లా అరోగ్యశాఖ అధికారికి అందజేస్తామనీ జిల్లా అరోగ్య వైద్యశాఖ అదనపు అధికారి డాక్టర్ శారదాబాయి, డిఐఓ డాక్టర్ సుదర్శన్‌బాబు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసన్నలక్ష్మి, డిఈఓఎంఓ డాక్టర్ రవీద్రనాయక్ తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## బనగానపల్లెలో.. రాజుకున్న రాజకీయం

- ప్రజల ఆస్తులను కూల్చివేస్తారా
- న్యాయపోరాటం చేస్తాం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, ఆగష్టు 1, ప్రభాతవార్తః** బనగానపల్లె పట్టణం పాతబస్టాండ్‌లో గత ప్రభుత్వ హయాం 2019 అప్పటి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రతిపాదన మేరకు పంచాయితీ సాధారణ నిదులతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం టిడిపి అనుచరులు పోలీసుల సమక్షంలో కూల్చివేశారు. వ ్యక్తులపై కోపంతో ప్రజల ఆస్తులను కూల్చివేస్తారా అంటూ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఫైర్ అయ్యారు. పాతబస్టాండ్‌లో కూల్చిన మినరల్‌వాటర్ ప్లాంట్ కూల్చివేసిన షాపులను ఆయన వైసీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్ ్లడుతూ 2019లో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడానికి పాతబస్టాండ్‌లో సర్వేనం.163లో గ్రామకంఠం స్ ్థలంలో పంచాయితీ నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో పాటు కూలింగ్ వాటర్ సౌకర్యం కూడ కల్పించామన్నారు. అయితే గురువారం టిడిపి అనుచరులు పోలీసుల సమక్షంలో వీటినికూల్చివేయడంలో దారుణమన్నారు. ఈవిషయమై రెవిన్యూ అధికారులను ప్రశ్నించగా తమకు ఎలాంటి సమాచారం లేదని గ్రామ పంచాయితీ ఈవోకు ఫోన్ చేయగా తనకు తెలియదన్నట్లు సమాచారం ఇచ్చారన్నారు. పట్టణంలో పేదల దాహర్తీతిర్చేందుకు 2019లో పంచాయితీ సాధారణ నిధుల నుంచి మూడు చోట్ల అవుకు మెట్ట,పాత బస్టాండ్, పెట్రోల్ బంకు కూడలిలో వాటర్ ప్లాంట్ల నిర్మాణాలు చేపట్టామని ఈవన్ని పంచాయితీ సాధారణ నిధులతో గ్రామకంఠం స్థలాల్లో ఏర్పాటు చేశామన్నారు. అయితే వాటర్ ప్లాంట్ గానీ, షాపులు గానీ ప్రజలకు ఇబ్బంది కలిగించేవిధంగా లేవని అలాంటప్పుడు వాటిని తొలగించాల్సి న అవసరం ఏమిటనీ ప్రశ్నించారు. తమకు మద్దతు తెలిపిన షాపులు కూల్చివేసి షాధిఖాన కాంపౌండ్‌లో అక్రమించుకున్న నిర్మాణాలు ఎందుకు కూల్చలేదని ప్రశ్నించారు. కూల్చివేతను పోటోలు, విడియోలు తీస్తున్న వారి సెల్‌ఫోన్‌తీసుకొని పగలగొట్టడం పైశాచికం అన్నారు. తనపై కోపంతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి. తన హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, వందపడకల ఆసుపత్రి, సచివాలయాలు, ఆర్బికేలు లాంటి నిర్మాణాలన్నింటిని కూల్చివేయగలరా అని సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ ముగిసి సంవత ్సరం దాటిని ఇంకా తాను చేసిన అభివృద్ధి పనులపై తన ఫోటో కనిపించరాదని దురుద్దేశంతో వాటికి స్టిక్కర్లు అతికిస్తున్నారని విమర్శించారు. తాము 30 సంవత ్సరాలుగా రాజకీయాల్లో ఉన్నామని ఎప్పుడు ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోలేదన్నారు. ఈకూల్చివేత సంఘటనపై న్యాయపోరాటం చేచేస్తామని బాధ్యులైన అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో రెడ్‌బుక్ రాజ్యంగం కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది అబ్దుల్ ఖైర్, వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డిబ రాంమోహన్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ సన్నాల జనార్ధన్‌రెడ్డి, నాయకులు కె సురేష్, పత్తి రాముడు, జిల్లెల శంకర్‌రెడ్డి, కొత్తపేట సర్పంచ్ గోరంట్ల వెంకటరమణ, దేవుడు, సుబ్బయ్య, శంకర్‌రెడ్డి, అనిల్, సుబ్బరాయుడు, శ్రీనివాసులు, లియాకత్ వైసీపీ నాయకులు,కార్యకర్తలు, కాటసాని అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏ ఐ తో.. పోలీసు దేగ కన్ను..!



- ఆధునిక సాంకేతికతతో ముందడుగు
- విచారణ, పరిశోధనల్లో వేగవంతం
- నేరాల అదుపుకు సరికొత్త ప్రయోగం



**పోలీసులు సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో కీలక భూమిక పోషిస్తున్నారు . పోలీసుల రక్షణ లేని సమాజాన్ని ఊహించు కోలేము. రాత్రి, పగులు అనీ తేడా లేకుండా రేయింబవళ్ళు నిద్రాహారాలు, మాని సమాజాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్నారనటంలో సందేహం అవసరం లేదు. చిట్ట చివరి క్యాడర్ మొదలు కొనీ రాష్ట్ర డి.జి.పి. వరకు శాంతి భద్రతల పరిరక్షణలో అందరూ భాగస్వాములే. పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా నేరస్థులు తమ నేర ప్రవృత్తిని మార్చుకోవటంలో రాటుతేలిపోతున్నారు . ఎత్తుకు పైఎత్తు వేయడంలో ఆరితేరిపోయారు. ఇందుకు అనుగుణంగా పోలీసులు నేరస్థుల ఆటగట్టించటం కోసం మరింత మెరుగైన సాంకేతిక పరిజా..నాన్ని వినియోగించుకోవటానికి ప్రణాళికలతో ముందుకు వెతుకున్నారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అందరి దృష్టి కృత్రిమ మేధ వైపు మళ్లుతోంది . అంతట ఏ.ఐ పైనే చర్చ జరుగుతోంది.**

**కర్నూలు జులై 31 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖ ఎప్పటి కప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించటంలో ముందుంటుందనటంలో సందేహం లేదు. ఏ.ఐ. పరిజ్ఞానాన్ని వినియోగంపై ఇటీవల గుంటూరులో మూడురోజుల పాటు కీలక సదస్సు నిర్వహిం చారు. అక్కడ ఏ.ఐ . సాంకేతిక వాడకం, దానిని రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు పలు శాఖల సమ న్వయంతో పోలీసు శాఖ ప్రణాళికల తయారీతలో ముందుకు వెలుతుంది . భారత ప్రభుత్వ ఇండియా ఎ.ఐ సంస్థ సహాయ సహకారాలతో, పోర్ సైట్ సంస్థ, ఏ.పి పోలీసు శాఖల సమన్వయంతో ఏ ఐ హ్యాక్ దాన్ నిర్వహించారు. ఇందులో వివిధ విద్యాసంస్థలలో చదివే విద్యార్థులకు ఏ.ఐ పై శిక్షణ ఇచ్చారు. అలాగే పరిశ్రమలు,విద్యాసంస్థలను భాగస్వాము లను చేస్తున్నారు. దాదాపు 35 మంది ఐ .పి.ఎస్ అధికారులు ఆయా బృందాలకు నేతృత్వం వహించారు. రానున్న రోజుల్లో కృత్రిమ మేధాను వినియోగం పెంచాలనే నిర్ణయానికి వచ్చారు. ప్రధానంగా సైబర్ నేరాలు సోషల్ మీడియా నియంత్రణ కాల్ డేటా విశ్లేషణ, పరిశోధన, విచారణలో వేగం, పౌర సేవలు మెరుగు పరచటం వంటి సమస్యలపై పోలీసు శాఖ దృష్టిసారిస్తుంది. రాష్ట్ర డి.జి.పి సహాయ, సహకారాలు, సూచనలతో మరు ఏ.ఐ హ్యాకథాన్ ముందుకెళుతుంది. పోర్ సైట్ సి . ఇ .ఓ సూర్య పోలీసు శాఖలో ఏ.ఐ వినియోగంతో ఎన్నో ప్రయోజనాలున్నాయని వెల్లడించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలకు, విద్వేశాలను రెచ్చగొట్టె కంటెంట్ ప్రసారం చేసే వారిని గుర్తించి నేరుగా నోటీసులు ఆటోమేటిక్ గా ఇచ్చే అవకాశం ఉంది. నేర పరిశోధనలో ఏవైనా సంఘటన జరిగిన స్థలం, స్కెచ్ , పోటో తదితరాలు ఇస్తే ఏ.ఐ త్రీడి ప్రింట్ వేసి కేసుకు దోహదం చేస్తుంది. కేసు డైరీ లో చేర్చి విశ్లేషణకు ఉపయోగ పడుతుంది. అలాగే విచారణ అధికారికి సహాయకారిగా ఏ ఐ పరిశోధన ఉంటుంది . అలాగే ఏదేని సంఘటనలో అను మానితులను నిర్ధారించటానికి ఆ సమయంలో అతను అక్కడ ఉన్నాడా? లేదా అని తేల్చడానికి సెల్ఫోన్ టవర్ సిగ్నల్ ద్వారా తేల్చవచ్చు. ఏది ఏమైన నేరస్థులు అంత సులువుగ నేరాల నుంచి తప్పించుకోవటం అంత సులువేమి కాదని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. కర్నూలు జిల్లాలో దాదాపు 45 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ఇటీవల సైబర్ నేరాలు అధికమయ్యాయి. కంటికి కన పడకుండా సైబర్ నేరగాళ్ళు ఆర్థికంగా దెబ్బకొడుతున్నారు . సైబర్ క్రైమ్ లో డబ్బులు పొగొట్టు కున్నవారు రికవరీ అవకాశాలు తక్కువే. నేరం జరిగాక కట్టడి చేసే అవకాశం ఉన్నప్పటికీ బాదితులకు పూర్తిగా న్యాయం జరిగే పరిస్థితి లేదు. సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కొత్తగా 3502 మందికి వితంతు పెన్షన్‌లు

**: ముఖ్యమంత్రికి, జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన చిన్న టేకూరు గ్రామ ప్రజలు**



**కర్నూలు, ఆగస్టు 01, ప్రభాతవార్త. :** జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా చొరవతో రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ తీసుకుంటూ భర్త లు చనిపోయిన వారికి కొత్తగా వితంతు పెన్షన్లను మంజూరు చేసింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 8 వేల మందికి వితంతువులకు కొత్తగా పెన్షన్లు మంజూరు అయ్యాయి. అలాగే జిల్లాలో 3502 మందికి వితంతు పెన్షన్ లు మంజూరు అయ్యాయి.. గతంలో చిన్న టేకూరు గ్రామానికి పెన్షన్ పంపిణీ చేసేందుకు జిల్లా కలెక్టర్ వెళ్లిన సందర్భంగా కురువ అంజనమ్మ, బోయ లక్ష్మీదేవి అనే మహిళలు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ పెన్షన్ తీసుకుంటూ తమ భర్తలు చనిపోయారని, అందువల్ల తమ కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కలెక్టర్ల కాన్ఫరెన్స్లో ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి, పెన్షన్ తీసుకుంటూ భర్తలు చనిపోయిన వారికి పెన్షన్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించి, అలాంటి వారికి పెన్షన్ మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తత్ఫలితంగానే రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 8 వేల మందికి వితంతువులకు కొత్తగా పెన్షన్లు మంజూరు అయ్యాయి. అలాగే జిల్లాలో 3502 మందికి వితంతు పెన్షన్ లు మంజూరు అయ్యాయి.. చిన్నటేకూరు గ్రామంలో కురువ అంజనమ్మ, బోయ లక్ష్మీలతో పాటు, మరో పదకొండు మంది వితంతువులకు కూడా కొత్తగా పెన్షన్లు మంజూరయ్యాయి. ఇందుకు జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఏ పి డి రమణారెడ్డి, కల్లూరు స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్, కల్లూరు ఎంపీడీవో నాగ శేషాచల రెడ్డి , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమమే చంద్రన్న చిరునామా..!

**హొళగుంద, ఆగస్టు 1, ప్రభాతవార్త ః**



గడపగడపకు పెన్షన్లతో పలకరింపు పెన్షన్ పంపిణీ రాష్ట్ర చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయం దేశ చరిత్రలో సుస్థిర పాలన, సువర్ణ సంక్షేమానికి అధ్యాయమైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక సూపర్6 లో భాగంగా తెల్లవారు జామున తొలిపిలుపై గడపగడపకు పెన్షన్లతో పలకరింపు జరుగుతుందని తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిదానంద, మండల కన్వీనర్ టి. తిప్పయ్య అన్నారు ఈ సందర్భంగా మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మండల కేంద్రమైన హొళగుంద లోని స్థానిక బీసీ కాలనీ, బుడగ జంగాల కాలని, బుడబుక్కల కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రజల వద్దకే పరిపాలన దిశగా ఆత్మీయంగా గడపగడపకు తొలిపిలుపై పెన్షన్ సొమ్మును పంపిణీ చేయడం జరిగిందన్నారు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రజా శ్రేయస్సుకై పరితపించే నాయకులు చిన్నహ్యాట శేషగిరి మరియు కన్వీనర్ తిప్పయ్య వాడవాడల పెన్షన్ దారులకు సంక్షేమంతోనూ సంక్షేమానికై పట్టు విడవని కూటమి ప్రభుత్వ కార్యనిష్ఠ, నిబద్ధత, పాలనా బాధ్యతలను ప్రత్యేకంగా వివరించడంతోపాటు వయసు మళ్ళిన వృద్ధులను, వికలాంగులను, వితంతువులను కుటుంబ సభ్యులై ఆత్మీయతతో వారి బాగోగులను తెలుసుకొని ప్రజలందరూ ప్రజా శ్రేయస్సు మరియు రాష్ట్ర ప్రగతికై కూటమి ప్రభుత్వానికి అడుగులో అడుగు అడ్డదండగా నిలవాలని కోరారు. అలాగే జోగి గాడి కి ప్రభుత్వం నుంచి పింఛను కు అర్హత సాధించేవరకు నెలకు ..1000 చొప్పున నగదునుతెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి అందజేస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు బుడగ జంగాల లక్ష్మన్న, బూత్ ఇంచార్జ్ కురువ మల్లికార్జున బాగోడి రాముడు మరియు సచివాలయ సిబ్బంది, పెన్షన్ దారులు, ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలుడి ప్రాణాలు కాపాడిన ఎస్ఐ జగన్‌మోహన్

**బండిఆత్మకూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త ః**



మండలంలోని కడమలకాల్వ గ్రామానికి శివలింగం కుమారుడు బద్రి అనే బాలుడు చనిపోదామని పరమటూరు పికప్ ఆనకట్టవద్దకు వచ్చిన బాలుడిని ఎస్ఐ సమయస్ఫూర్తితో బాలుడి ప్రాణాలు కపాడిన సంఘటన చోటుచేసుకుంది, ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు కడమలకాల్వ గ్రామానికి చెందిన బద్రి అనే బాలుడు ఈర్నపాడు పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడని స్కూల్‌కు వెళ్లమని తల్లిమందలించడంతో క్షణికావేశంతో పరమటూరు పికప్ అనకట్టవద్దకు వచ్చాడని సమాచారం అందిన వెంటనే చుట్టుపక్కలవారిని చేపలు పట్టేవారిని పోలీస్‌సిబ్బందిని పంపించి బాలుడిని పట్టుకొని వారి బంధువులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.

## 7734 రైతులకు రూ.5.38 కోట్ల లబ్ధి

**– అన్నదాత సుఖీభవ పథకం నిధులు రైతు ఖాతాలో నేడు జమ – ఏవో పవన్‌కుమార్**

**బండిఆత్మకూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త ః**

అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్‌పథకాన్ని నేడు ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఈపథకం ద్వారా మండల వ్యాప్తంగా 7734 రైతు కుటుంబాలకు రూ.5.38కోట్లు లబ్ధిపొందుతారని చెప్పారు మొదటి విడతలో రాష్ట్రవాటగా ఒక్కొక్క రైతుకు రూ.5 వేలు చొప్పున నేరుగా రైతు ఖాతాలో కేంద్రం వాటతో రూ.2 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు జమ అవుతాయన్నారు. ఒక్కో రైతుకుటుంబానికి కేంద్రసహాయం కలిపి ఏడాదికి రూ.20 వేలు లబ్ధిచేకూరుతుందన్నారు. మొదటి, రెండవ విడతలో రూ.5 చొప్పున, మూడవ విడతలో రూ.4 వేల చొప్పున రాష్ట్రం అందిస్తుందన్నారు. కేంద్రం మూడు విడతల్లో రూ.6 వేలు అందిసు_ందన్నారు. అన్నదాత సుఖీభవకు సంబంధించిన 38 గ్రీవెన్సులు నమోదు కాక 38 ధరఖాస్తులను పరిష్కరించామన్నారు. ఈపథకంపై సందేహాల నివృత్తికోసం 155251 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనా న్రు.

## పట్టణంలోని 65వ బూత్‌లో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణి

**: ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో కార్యక్రమం**

**ఆత్మకూరు, ఆగస్టు01, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక రోజులోనే పెన్షన్ల కార్యక్రమం వాలంటీరులు లేకుండా పంపిణి చేయడం విజయవంతంగా కొనసాగుతుందని పట్టణానికి చెందిన 3వ వార్డు టిడిపి అధ్యక్షుడు ఇస్కాల శివప్రసాద్, వార్డు ఇంచార్జీ గొల్ల శివుడు, కోశాధికారి శాలిపైల్వాన్, 65వ బూత్ కన్వీనర్ నాగేష్, ఇస్కాల కృష్ణసాయిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 3వ వార్డు పరిధిలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో పెన్షన్లు పంపిణి చేయడం జరిగిందన్నారు. నారా చంద్రబాబు నాయుడు వికలాంగులకు రూ.6వేలు పెన్షన్ అందిస్తామని, ఇచ్చిన హామీని నేరవేర్చడం జరిగిం దన్నారు. వితంతువులకు, వృద్దులకు రూ.4వేలు పెన్షన్లు ఇస్తూ నూతన పెన్షన్లు ఇవ్వడం కూటమి ప్రభుత్వానికి సాధ్యమైందన్నారు. ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల తో పాటు, ప్రజా సమస్యలపై అలు పెరగని నాయకుడిగా ఉంటూ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సంక్షేమం, అభివృద్ధి చేస్తూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను అమలు చేయడం ఎంఎల్‌ఏకే సాధ్యమవుతుందన్నారు.

## ఉపాధ్యాయులను పీ4 నుంచి మినహాయించాలి

**– ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన తెలియజేసిన ఉపాధ్యాయులు**

**ఆలూరు, ఆగస్టు01, ప్రభాతవార్త;**




ఉపాధ్యాయులకు పీ-4 నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం ఆలూరు ఎంఈఓ కార్యాలయం వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన తెలియజేశరు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు నాగరాజు, కాశీం మాట్లాడుతూ నూతనంగా అప్‌గ్రేడ్ అయిన స్థానాలను కోరుకున్న ఉపాధ్యాయులకు తక్షణమే వేతనాలు చెల్లించాలన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమసయలను పరిష్కరించి విద్యాశఖలో ఉన్న అసంబద్ధతను తొలగించి జీవో 72, 73, 74లను అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయులకు బోధన తప్పా ఏ ఇతర బోధనేతర కార్యక్రమాలు లేకుండా చూడాలన్నారు. వెంటనే ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు ఉండేలా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామాలను తక్షణమే చేపట్టాలన్నారు. 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేసి 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. ఫ్యాప్టో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ భారాన్ని తగ్గించేందుకే సూర్యఘర్ పథకం

**బండిఆత్మకూరు, ఆగస్టు 1,ప్రభాతవార్తః**



ప్రజలకు విద్యుత్ భారాన్నితగ్గించేందుకు సూర్యఘర్ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని మండల విద్యుత్ అధికారి కంబగిరి తెలిపారు. శుక్రవారం మండలంలోని సంతజూటూరు గ్రామంలో సూర్యఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ లబ్ధిదారునికి భారం పడకుండా బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వడమే కాక రాయితీలు వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సూర్యఘర్ పథకం ఏర్పాటు చేసు కోవడం విద్యుత్ అదా అవుతుందని ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎంపీడిఓ రామకృష్ణవేణి, టిడిపి మండల అధ్యక్షులు లాయర్ కృష్ణారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి చౌడయ్య, అగ్రికల్చర్ అసిస్టెంట్ షేక్ అయిషా, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో 16 మంది ఏపీఎస్‌పీ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక

**– గోనెగండ్లలో ఒకే ఇంట్లో ఇద్దరు అన్నదమ్ములు ఎంపిక**

**గోనెగండ్ల, ఆగస్టు1, ప్రభాతవార్త :**



ప్రభుత్వం శుక్రవారం ఉదయం పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైనవారి జాబితాను విడుదల చేసింది. అందులో గోనెగండ్ల మండలంలోని గోనెగండ్ల, ఐరన్‌బండ గ్రామాలకు చెందిన 16మంది యువకులు ఏపీఎస్‌పీ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అందులో గోనెగండ్లలో అచ్చుకట్ల వీదిలోని రిటైర్డ్ ఎస్ఐ షరీఫ్‌సాహెబ్ కుమారులు హుసేన్‌వలి, హసన్‌వలి ఇద్దరు ఏపీఎస్‌పీ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. తన తండ్రి షరీఫ్ ఎస్ఐ చేసిన సేవలను వారు గుర్తు చేసుకొని వారి స్ఫూర్తితో పనిచేస్తామన్నారు.అలాగే గోనెగండ్లకు చెందిన దరగల రఫి,దరగల చాంద్, ఎం.ఇమ్రాన్‌భాషా, అచ్చుకట్ల ఉసేన్, చెక్కర మన్సూర్, జావీద్, సాధిక్, కందనాతి ఫారుక్, గుల్లమరుసు నరసింహులు, యూనుష్, మరేశ్, ఐరన్‌బండ గ్రామానికి చెందిన షేక్ మాబువలి, సిద్దుపోగు ఏసేపు, సుల్వాయి శివలు ఎంపికయ్యారు. గోనెగండ్లలో 13 మందికి ఐరన్‌బండలో ముగ్గురికి ఏపీఎస్‌పీకి ఎంపిక కావడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

**మహానంది, ఆగస్టు 18, ప్రభాతవార్తః**



కూటమి ప్రభుత్వం వితంతువులకు నూతన పెన్షన్లు అందజేస్తు ఆర్థికభరోసా ఇస్తుందని తెలుగుదేశం పార్టీ మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున పేర్కొన్నారు. మహానందిలో నూతనంగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేస్తు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిందన్నారు. బాలస్వామి మృతిచెందితే రాక ఎదురుచూపులు చూసిన వితంతువులకు వారి కష్టాలు తిరాయన్నారు. ఈకార్యక్రమంలో టడిపి నాయకులు, కార్యకర్_లు లక్ష్మీనారాయణయాదవ్, వడ్డె కైలాస్, చల్లా రాము, పటాల శ్రీను, సచివాలయ సిబ్బంది పంచాయితీ సెక్రెటరీ భాస్కర్ పాల్గొన్నారు.

## కాన్సిస్టేబుల్‌కు ఎంపికై అబ్బిపురంకు చెందిన చాకలి దుర్గాప్రసాద్

**మహానంది, ఆగస్టు 1,ప్రభాతవార్త ః**

మహానంది మండల అబ్బిపురం గ్రామానికి చెందిన వెంకటరమణయ్య రమణమ్మ దంపతుల కుమారుడు దుర్గాప్రసాద్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. శుక్రవారం విడుదలఅయిన కానిస్టేబుల్ ఫలితాల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాలో 140 మార్కులు సాధించి కానిస్టేబుల్ పోస్టుకు అర్హత సాధించారన్నారు. వీరి తల్లిదండ్రులు వ్యవసాయంచేస్తు జీవనం సాగించేవారని పేర్కొన్నారు. చాకలి దుర్గాప్రసాద్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

## పల్లెదొడ్డిలో కొత్త పింఛన్ల పంపిణీ

**– ఎప్పటికప్పుడు కొత్త పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం కృషి**

**– టీడీపీ నాయకులు రాజశేఖర్‌గౌడ్, భూసల లక్ష్మన్న, గోవిందు,**

**దేవనకొండ, ఆగస్టు01, ప్రభాతవార్త;**



మండలంలోని పల్లెదొడ్డి గ్రామంలో శుక్రవారం కొత్త పిఛన్లను టీడీపీ నాయకులు రాజశేఖర్‌గౌడ్, భూసల లక్ష్మన్న, గోవిందు, ఈశ్వరప్ప, శ్రీనివాసులు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొత్త పింఛన్లను మంజూరు చేసి లబ్ధిదారులకు అండగా ఉంటుందన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**– ఎప్పటికప్పుడు కొత్త పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం కృషి**

**– టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య**

**కౌతాళంరూరల్, ఆగస్టు01, ప్రభాతవార్త;**





మండలకేంద్రమైన కౌతాళంలో శుక్రవారం పింఛన్‌దారులకు టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య, సింగిల్ విండో చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు, మాజీ ఎంపీటీసీ సౌద్రి బసవరాజు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. టీడీపీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొత్త పింఛన్లను మంజూరు చేసి లబ్ధిదారులకు అండగా ఉంటుందన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. నేడు శనివారం అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల కానున్నాయని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అలాగే మండలంలోని ఎరిగేరి, గోతులదొడ్డి, గుడికంబాలి, కౌతాళం తదితర గ్రామాల్లో టీడీపీ నాయకులు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కురువ వీరేష్, రామలింగ, యువ నాయకులు సతీష్‌నాయుడు, గ్రామ నాయుకలు రాజానంద్, బసవరాజు, ముక్కన్న, అయ్యప్ప, రేణప్ప, గొట్టయ్య, లక్కే గోవిందు, దేవిడ్, వీరేష్, అమ్ముమలీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డ హక్కు

**చాగలమర్రి, ఆగస్టు 1, ప్రభాతవార్తః**



తల్లిపాలు బిడ్డ హక్కు అని అవి బిడ్డ జీవితానికి కవచం లాంటివని ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజరు సుశీల అన్నారు. శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత ్సవాల్లో భాగంగా పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు. ఈసందర ్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా అభివృద్ధి స్త్రీ శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రపపంచ తల్లిపాల వారోత ్సవాలు ఆగష్టు 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే తల్లులకు తల్లిపాలపై అవగాహన కల్పించడం జరిగిందని పిల్లలు బలంగా ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలే శ్రేయస్కరం అన్నారు. పాలు ఇవ ్వడం ద్వారా బిడ్డకు, తల్లికి కూడ శారీరకంగా మానసికంగా రక్షణ దొరుకుతుందన్నారు. తల్లిపాలకు మద్దతుగా స్థిరమైన వ్యవస్థను ఏర్పాటుచేసి తల్లిపాల సంస్కృతి ప్రోత్స హించాలన్నారు. పోతపాల వల్ల బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండలేరన్నారు. ఈకార్యక్రమంలో వివిధ వార్డుల అంగన్‌వాడీ టీచర్లు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

**వెల్దుర్తి, ఆగస్టు1, ప్రభాతవార్త :**




తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని సిడిపిఓ లూక్ అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 2వ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సిడిపిఓ మాట్లాడుతూ డబ్బా పాలు వద్దు తల్లిపాలు ముద్దు అన్నారు. తల్లిపాలతో పిల్లల్లో వ్యాధినిరోధశక్తి పెరుగు తుందన్నారు. సూపర్‌వైజర్ పద్మావతి,అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఆశాకార్యకర_లు పాల్గొన్నారు.

## ఆసుపత్రి సిబ్బంది తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

**– పెన్షన్లు పెంచిన ఘనత బాబుదే – మారుమూల ప్రాంతాల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం**

**కొత్తపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త ః**



మండల కేంద్రంలోని ఎర్రమఠం ఆరోగ్యకేంద్ర సిబ్బందిపై ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన శుక్రవారం ఆకస్మికంగా ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీచేశారు. పరిసరాలు, మందులు, గదిలో చెత్తకుప్పలా ఉండడంతో ఆసుపత్రి లేదా బందరుదొడ్డా అంటూ వారి పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లె, ఎర్రమఠం, సిద్ధేశ్వరం, బలపాలతిప్ప, జనాలగూడెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. దస్త్రాలు కూడ సక్రమంగా లేకపోవడంతో జిల్లా వైద్యాధికారితో చరవాణిలో ఫిర్యాదు చేశారు. రాత్రి సమయాల్లో వైద్యసిబ్బంది ఉండి 24 గంటలకు ప్రజలకు వైద్యసేవలు అందించాలన్నారు. అదేవిధంగా ఇక్కడి నుంచి డిప్యుటేషన్‌పై వేరే ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని వెంటనే డిప్యు టేషన్ రద్దుచేసి వైద్యశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా సంగమేశ్వరం నుంచి జనాలగూడెం గ్రామానికి వేస్తున్న రోడ్డు నిర్మాణాన్ని కాం ట్రాక్టరు అధికారులు సమన్వయంతో నాణ్యతగా చేపట్టాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. జానాలగూడెం మహిళలు ఎమ్మెల్యేను సిద్దేశ్వరం నీటి ముంపు భూముల సమస్యలు పరిష్కరించి రైతులకు న్యాయంచేయాలని రేషన్ బియ్యం మాగ్రామంలో పంపిణి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇంచార్జీ లింగస్వామి గౌడ్, కొత్తపల్లె గ్రామసర్పంచ్ లక్ష్మీదేవి, సొసైటి చైర మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, మోహన్‌యాదవ్, జనాలగూడెం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ పార్టీ జెండా ఏర్పాటుకై భూమిపూజ చేసిన నాయకులు

**– దళితుల హక్కుల సాధనకై ఉద్యమిస్తాం – ఎమ్మార్పీఎస్ నాయకులు**

**ఆదోనిలీగల్, ఆగస్టు01, ప్రభాతవార్త;**



ఆదోని పట్టణంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ జెండా ఏర్పాటుకై భూమిపూజ చేసినట్లు ఎమ్మార్పీఎస్ ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి బండారి హనుమంతు మాదిగ, మనోజ్ మాదిగ తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఈనెల 16న ఎమ్మార్పీఎస్ వ్యవసా ్థకులు మందాకృష్ణ మాదిగ కర్నూలు జిల్లా పర్యటనకు వస్తున్నారన్నారు. ప్రతిఒక్క వార్డు కమిటీలు, గ్రామ కమిటీల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దళితుల హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జిలు బండారి గిడ్డయ్య మాదిగ, భీమా మాదిగ, టౌన్ ఇన్‌చార్జిలు ఎం.జగన్, గుమ్మల బాలస్వామి, సురేంద్ర మాదిగ, స్వామి, శాంతరాజ్ మాదిగ, విజయ్ మాదిగ పాల్గొన్నారు.

## పింఛన్లను పెంచిన ఘనత సీఎంకే దక్కింది

**– ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ – పింఛన్లను పంపిణీ చేసిన టీడీపీ ఇన్‌చార్జి**

**ఆలూరు, ఆగస్టు01, ప్రభాతవార్త;**



రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల హామీలో భాగంగా పింఛన్లను పెంచిన ఘనత సీఎం చంద్రబాబునాయుడికే దక్కిందని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని కమ్మరచేడు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ అర్హులైన వారికి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పింఛన్‌దారులు, గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో హైస్కూల్ విద్యార్థులకు తాగునీటి సమస్య ఉందని పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులతో చర్చించారు. వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రజలకు సక్రమంగా సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అనంతరం టీడీపీ గ్రామ నాయకుడు చంద్రారెడ్డి సోదరుని కుమార్తె వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, ఎంపీటీసీలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబాల్లో పోలీసు కొలువులు

**కొత్తపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త ః**

కొత్తపల్లె మండలంలో రైతు కుటుంబాల్లోని ముగ్గురు యువకులు పోలీసు కొలువులు సాధించారు. మండలంలోని ముసలిమడుగు గ్రామానికి ఆదాంఖాన్, షమీన్ బీ దంపతుల కుమారుడు సర్దార్ ఖాన్, సివిల్ కానిస్ ్టబుల్ గఫూర్, ఫర్హ్యాన్‌బీ దంపతుల కుమారుడు ఇలియాజ్ ఏపీఎస్పీ కానిస్టేబుల్‌కు ఎంపికయ్యారు. ఇద్దరు చిన్ననాటి నుండి ప్రాణస్నేహితులు ఒకేరూంలో ఉండి చదువుకొని ఇద్దరు ఉద్యోగం సాధించడం ప్రత్యేకం. అలాగే ఎదరుపాడు గ్రామానికి శంకర్‌రెడ్డి శారదమ ్మ దంపతుల కుమారుడు మధుసూధన్‌రెడ్డి, ఏపీఎస్పీకానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించాడు. తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో తోడుగా ఉంటూ కూలీపనులకు వెళ్తు ఉద్యోగం సాధించారు.

## ఎన్టీఆర్ భరోసా వితంతు ఫించన్లు పంపిణీ

**– లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేసిన తెదేపా సీనియర్ నాయకులు**

**వెల్దుర్తి, ఆగస్టు1, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన వెల్దుర్తితో పాటు గ్రామాల్లో తెదేపా నాయకులు అధికారులతో కలిసి (స్పౌస్)ఎన్టీఆర్ భరోసా వితంతు ఫించన్లు శుక్రవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలువార్డులలో తెదేపా సీనియర్ నాయకులు టి.ఇ.బలరాంగౌడ్ సచివాలయం-3 పరిధిలోని ఫించన్లను సచివాలయం సిబ్బంది,కార ్యకర్తలతో కలిసి లబ్దిదారులకు వారి ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు.

**– సచివాలయం-1-2 పరిధిలో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ...**

వెల్దుర్తి పట్టణంలోని సచివాలయం1-2 పరిధిలోని ఎన్టీఆర్ భరోసా ఫించన్లను తెదేపా సీనియర్ నాయకులు,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్,ఇఒ లక్ష్మీనాథ్,నాయకులు సుధాకర్‌గౌడ్, వడ్డెమహేష్, కార్యకర్తలతో కలిసి లబ్దిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,మంత్రి నారాలోకేష్‌ల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమపథకాలు అందుతున్నాయన్నారు.సూపర్‌సిక్స్ పథకాలన్నీ అందరికి అందుతాయన్నారు.ఈ నెల2న రైతులకు అన్నదాత సుఖీభవ, ఆగస్టు15న మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

**– ఎస్.బోయినపల్లిలో ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ...**

మండల పరిధిలోని ఎస్.బోయినపల్లి,నర్సాపురం గ్రామాల్లో ఎన్టీ ఆర్ భరోసా కొత్త ఫించన్లను ఆ గ్రామపెద్దలు నర్సి ంగ్ కాంతారెడ్డి,రాజేశ్వరరెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు నగదును అందించారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ ప్రభుత్వం రైతులకు, మహిళలకు, నిరుద్యోగులకు పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అధికారులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీచౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధి విరాళం

**బనగానపల్లె, ఆగస్టు 1, ప్రభాతవార్త ః**



మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన చౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధికి శుక్రవారం కర్నూలు వాస్తవ్యులు తలారి లక్ష్మీనారాయణ ధర్మపత్ని రమాదేవి వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధికి రూ.25 వేల చందాను డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందజేశారు. దాతలకు ఆలయమర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మళ్లీ పంట పొలాల్లో చిరుత సంచారం

**– భయాందోళనలో రైతులు,గ్రామస్థులు**

**గోనెగండ్ల, ఆగస్టు 1, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గంజహళ్లి,ఎన్నెక ండ్ల గ్రామాలలో చిరుత శుక్రవారం ఉదయం పంట పోలాలలో సంచరించింది.దీంతో ఉదయం పొలం పనులకు వెళ్లిన రైతులు భయాందోళనకు గురయ్యారు.పంట పొలాలలో కనిపి ంచడం ంతో భయంతో రైతులు తమ గ్రామాల వైపు పురుగులు తీశారు.గత వారం రోజుల నుంచి ఈ రెండు గ్రామాల మద్య చిరుత సంచరిస్తుంది. గతంలో ఎన్నెకండ్ల గ్రామానికి చెందిన రైతు దున్నపోతుపై దాడి చేసి చంపి తిన్న సంఘటన జరిగింది. గత ఐదు రోజుల క్రితం ఫారెస్టు అధికరులు సంఘటన స్థలంను పరిశీలించి చిరుత ఏమి చేయదు మీరు దాని జోలికి వెళ్ల వద్దు అంటు సహాల ఇచ్చి వెళ్లిపోయారు.అయితే మళ్లీ శుక్రవారం ఉదయం రెండు గ్రామాల మద్య ఉన్న పంట పొలాలో పనులు చేస్తున్న రైతులకు చిరుత కనిపిచడంతో రైతులు దూరంగా పారిపోయారు.ఈ విషయంను గంజహళ్లి గ్రామ సర్పంచ్ రాముడు ఫారెసు ్ట అధికారులకు సమాచారం అందించారు.అయితే వారు తగు రీతిలో స్పందించలేదని రాముడు ఆవేదన వ్యక్తం చేశాడు. రాముడు గ్రామస్థులు మాటా ్లడుతూ రాత్రి పూట గ్రామాలలోకి వస్తే మా పరిస్థితి ఏమిటనివారు ప్రశ్నిస్తున్నారు.ఫారెస్టు అధికారులు నిర్లక్ష్యంగా సమాదానం ఇస్తున్నారని వారు అన్నారు.గ్రామంలో గుంపులు గుంపులుగా చేరి గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పంట పోలాలకు మహిళలు,పిల్లలు ఒంటరిగా వెళ్లేందుకు భయపడుతున్నారని పెద్దవారు కూడా గుంపులుగా వెళ్లాల్సి వస్తుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా ఫారెస్టు అధికారులు స్పందించి చిరుత ను పట్టుకొని అభయారణ్యాలలో వదిలివేయాలని కోరుతున్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..



**వెలుగోడు, ఆగష్టు 1, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని డాక్టర్.జాకీర్ హుస్సేన్ తెలిపారు. శుక్రవారం పెన్స్ న్ లబ్దిదారులు మరియు నాకులు ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుదు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పట్టణంలో మంజూరు అయిన నూతన పెన్స్ న్లను మరియు పాత పెన్స న్లను పంపిని చేశారు. ఈ సంధర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి, సీనియర్ నాయకులు మండ్ల శంకర్‌రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు అబ్దుల్‌కలాం, టౌన్ అధ్యక్షుడు మోమిన్ అబ్దుల్ రసూల్, క్లస్టర్ ఇన్‌చార్జి ఖలీల్‌ఖాన్ మాట్లాడుతు సామాజిక పెన్స న్లు, వృద్దుల, వితతంతతువులకు, వికలాంగులకు, మానసిక వైకల్యం కలిగిన వారికి మంచానికే పరిమితమైన వారికి పించన్లు ధైర్యాన్ని ఇస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమాన పీఠ వేయడం అందరు చూస్తున్నారని వారు తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సి.ఎం.చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌తో సంప్రదింపులు జరిపి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మధుసూధన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, నాయకులు ఇంతియాజ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ గోడను కూల్చారు.. కట్టడం మరిచారు..!

**– మున్సిపల్ కార్యాలయం చుట్టు తిరుగుతున్న స్తానికులు**

**నందికొట్కూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త :**



పట్టణంలోని తాలుకా ఆఫీసు రోడ్డులో మాజీ కౌన్సిలర్ ఇంటి వద్ద ఉన్న ప్రధాన డ్రైనేజ్‌కు రక్షణగా ఉన్న గోడను మున్సిపల్ అధికారులు బ్రిడ్జి నిర్మాణ కొరకు కూల్చారు. నిర్మాణం పనులు పూర్తి అయి నెలలు గడుస్తున్న మున్సిపల్ అధికారులు రక్షణ గోడను నిర్మించక పోవడంతో కాలనీ వాసులు రక్షణ గోడ కట్టాలని మేము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మున్సిపల్ కార్యాలయం చుట్టు తిరుగుతున్న పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. రక్షణ గోడ లేక పోవడంతో పెద్ద డ్రైనేజ్ నుండి పందులు, విషపురుగులు, తేళ్ళు ఇళ్ళలోకి వస్తున్నాయని ఇటీవలే కొంత మంది వాటి భారిన పడి ప్రమాదాలకు గురి అయ్యారని, రక్షణ గోడ సమీపంలో ఉన్న విధ్యుత్ స్థంభం కూలేందుకు సిద్దంగా ఉందని దీనిని సంభంధిత అధికారుల దృష్టికి తీసుకుని పోయిన పట్టించుకోవడం లేదని ఇటీవలే కాలనీలో పర్యటించిన శాసనసభ్యులు గిత్తా జయసూర్య, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి చూసారని కావున వెంటనే డ్రైనేజ్ రక్షణ గోడను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఫ్యాప్టో ధర్నాను జయప్రదం చేయండి

**కర్నూలు విద్య, ఆగష్టు 1, ప్రభాతవార్త ః**



విద్యా ఉపాధ్యాయ రంగ సమస్యలపై ఆగష్టు 2, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమైక్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని ఎస్టీయు శ్రేణులు, సోదర సంఘాల నాయకులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి కోరారు. శుక్రవారం కల్లూరు మండలంలోని పర్ల గోకులపాడు సల్కాపురం పెద్దపాడు తదితర ఉన్నత పాఠశాలల యందు ఎస్టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమాని న్ చేపట్టడం జరిగింది. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నా విద్యా ఉపాధ్యాయ రంగ సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యదోరణిని ప్రదర్శిస్తుందని ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు బోధన తప్ప ఏఇతర బోధనేతర కార్యక్రమాలు ఉండరాదన్నారు. రెండు నెలలుగా జీతాలు రాని ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెల్లించాలని 12వ వేతన సవరణ సంఘం ఏర్పాటుచేసి మధ్యంతర భృతి 30 శాతం ప్రకటించాలన్నారు. 2004 సెప్టెంబర్ 1వ తేదికి ముందు విడుదలైన నోటిఫికేషన్ ద్వారా నియామకమైన వారందరికి పాత పెన్షన్ విధానంలోకి తీసుకురావాలని, ఎంఈఓ1 పోస్టులను కామన్ సీనియారిటి అధారంగా భర్తీచేయాలని ప్రభుత్వాని న్ డిమాండ్ చేశారు.

## పగిడ్యాల మండలంలో 94 శాతం ఫించన్లు పంపిణీ

**– ఎంపిడిఓ సుమిత్రమ్మ**

**పగిడ్యాల, ఆగష్టు 1,ప్రభాతవార్త :**



పగిడ్యాల మండలంలోని ఆయా గ్రామాలలో ఎన్‌టిఆర్ బరోసా ఫించన్లు పంపిణీకి శుక్రవారం ఉదయం శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని కె.ముచ్చుమర్రి 353 మంది ఫించన్ దారులు, లక్ష్మాపురం సచివాలయం -1లో 250 మంది, లక్ష్మాపురం -2లో, 762మంది, లక్ష్మాపురం -3లో, 387 మంది, నెహ్రూనగర్ -సచివాలయం 1లో, 538 మంది, నెహ్రూనగర్ -2లో 430 మంది, పి.ముచ్చుమర్రి 449 మంది, పగిడ్యాల సచివాలయం -1లో, 581 మంది, పగిడ్యాల -2,లో 597 మంది, పగిడ్యాల సచివాలయం -3లో 462 మంది ఎన్‌టిఆర్ భరోసా వృద్ధాప్య ఫించన్లు, వితంతువు, వికలాంగుల ఫించన్ దారులు 4809 మంది న్నారు .అయితే అందులో 94 శాతం ఫించన్లు పంపిణీ చేసినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ తెలిపారు. పగిడ్యాల సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, సింగిల్ విండో చైర్మెన్ బొగ్గుల దామోదరెడ్డి, అదేవిధంగా ఆయా గ్రామాలలోని టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నతరహ నీటి వనరుల గణనపై శిక్షణ

**పాములపాడు రూరల్, ఆగష్టు 1, ప్రభాతవార్త ః**



7వ చిన్నతరహా నీటి వనరుల గణన మరియు రెండవ జలాశయాల వనరుల గణనపై పాములపాడు తహశీల్దార్ కార్యాలయం నందు విఆర్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆత్మకూరు రెవిన్యూ డివిజనల్ ఉప గణాంకాధికారి ఎం నాగరాజు, తహశీల్దార్ సుభద్రమ్మ, ఇంచార్జీ ఏఎస్ఓ హనుమంతులు హాజరయి శిక్షణ అనంతరం పాములపాడు గ్రామంలో క్షేత్రస్థాయికి వెళ్లి కొన్ని బావులను, బోర్లను గణన చేశారు మండల పరిధిలోని బోర్లను బావులను గణను త్వరగా పూర్తిచేయాలని విఆర్వోలను అదేశించారు. ఈకార్యక్రమంలో మిడుతూరు ఏఎస్ఓ దేవదాసు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఖాజాబి, విఆర్వోలు పాల్గొన్నారు.

## పాతికేళ్ల తర్వాత ఆ కాలనీలో కానిస్టేబుల్ జాబ్

**– హరిజన కాలనీలో సివిల్ కానిస్టేబుల్‌కు ఎంపికైన కిరణ్‌కుమార్**

**మద్దికెర, ఆగస్టు01, ప్రభాతవార్త ;**



మండలకేంద్రమైన మద్దికెరలోని హరిజన కాలనీలో గత 25 యేళ్ల క్రితం ఆనంద్ అనే వ్యక్తి సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం వెలువడిన ఫలితాల్లో మానకింద ఆనంద్ కుమారుడు కిరణ్‌కుమార్ శుక్రవారం వెలువడిన కానిస్టేబుల్ ఫలితాల్లో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. ఆ కాలనీలో 25 యేళ్ల తర్వాత సివిల్ కానిస్టేబుల్ పోలీస్ జాబ్ రావడంతో బంధుమిత్రులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ కానిస్టేబుల్ జాబ్‌కు ఎంపికైన కిరణ్‌కుమార్‌ను అభినందించారు.

## నేడు మండలంలో 6,865 మంది రైతులకు అన్నదాత సుఖీభవ

**పాములపాడు, ఆగష్టు 1, ప్రభాతవార్త ః**



రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాలో మొదటి విడతగా రూ.7 వేలు వేయనున్నారు. మండల పరిధిలోని 14 గ్రామ పంచాయితీలకు గాను 6865 రైతులకు అన్నదాత సుఖీభవ పడనున్నట్లు మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. 6865 మందికి గాను రూ.4,88,55,000 మండలంలో రైతులఖాతాల్లో జమచేయనున్నట్లు తెలిపారు.

## గైనిక్ విభాగంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**: ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,**

**కర్నూల్ హాస్పిటల్, ఆగష్టు 1, ప్రభాతవార్త :**



కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గైనిక్ విభాగం నందు ప్రపంచవ్యాప్తంగా ఆగష్టు మొదటి వారంలో వరకు జరుగు తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా గర్భవతులు మరియు వారి బంధువులకు అవగాహన కల్పించడం జరిగినది ఇందులో తల్లిపాలలో మరియు తల్లికి కలిగే ప్రయోజనాలు తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించడం జరిగింది అని అన్నారు. తల్లిపాల సంస్క ృతిని ప్రోత్సహిద్దాం దేశ వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రసూతి ఆసుపత్రులలో ప్రసవిస్తున్న తల్లులకు సహకరించి తల్లి పాల సంస్క ృతిని ప్రోత్సహిద్దాం అని అన్నారు. తల్లిపాలలో శిశువుకు మరియు తల్లికి కలిగే ప్రయోజనాలు అవశ్యకత గురించి వివరించారు. కేఎంసి ప్రిన్సిపల్, డా. చిట్టి నరసమ్మ గారు మాట్లాడుతూ బిడ్డపుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించడం, ప్రసూతి ఆసుపత్రులలో ప్రసవించే తల్లులు సంఖ్య, అందులో మొదటి గంటలోపే తల్లుల పాల సంస్క ృతి వలన తల్లులకు మరియు పిల్లలకు కలిగే ప్రయోజనాలను వివరించినట్టు తెలిపారు.తల్లిపాలు రెండు సంవత్సరముల వయస్సు వరకు (లేదా) వీలైనంత ఎక్కువ కాలం ఇప్పించడం ద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, డా.వెంకటరమణ, గైనిక్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డా.సావిత్రి, గైనిక్ విభాగపు ప్రొఫెసర్, డా.వరలక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్, డా.సుధారాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.వెంకటనారాయణ, డా.సోమ శిల్ప, డా.రేవతి, డా.మల్లిక, డా.సుగుణ, మరియు అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్, పాల్గొన్నారు.

## కోటపాడులో 8 మంది వితంతువులకు కొత్తపెన్షన్లు

**కొలిమిగుండ్ల, ఆగష్టు 1, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శుక్రవారం గ్రామ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కొత్తగా మంజూరైన 8 మంది వితంతువులకు రూ.4 వేల చొప్పున కోటపాడు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో వీరిచేతుల మీదుగా పెన్షన్ పంపిణి చేశారు. మంజూరైన 8 మంది వితంతువులకు ఇప్పటి నుండి వారికి ప్రతినెల ప్రభుత్వం ద్వారా ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ ప్రతినెల రూ.4వేలు ఇవ్వడం జరుగుతుందని ఇదిమంచి ప్రభుత్వం మనమందరి గెలిపించుకున్న సంకీర్ణప్రభుత ్వమని ఈసందర్భంగా టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి ప్రచార కార్యదర్శి ఎంవి శివరామిరెడ్డి, ఎం శివారెడ్డి, కల్లూరి సూర్యనారాయణ, కెపి వెంకటేశ్వర్లు, విఎస్ చౌదయ్య, ఓబులేసు, ఎం రామగోపాల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు సంజీవునిలాంటిది - వైద్యాధికారి బాబు

**రుద్రవరం, ఆగష్టు 1, ప్రభాతవార్త ః**



తల్లిపాలే బిడ్డకు సంజీవునిలాంటిదని నర్సాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని నర్సాపురం అంగన్‌వాడీ-2 కేంద్రంలో తల్లిపాల వారోత ్సవాల సందర్బంగా గర్భవతులను బాలింతలతో సమావేశం ఏర్పాటుచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జన్మినించిన శిశువుకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమని ఆయన తెలిపారు. తల్లిపాలు బిడ్డ ఎదుగుదలకు ఎంతగానో దోహదపడి రోగ నిరోధకశక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయన్నారు. పట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు ఎంతగానో ప్రయోజకరంగా ఉంటుందన్నారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల రోమ్ముక్యాన్సర్‌రాదని మరోక గర్బదారణ రాకుండా అరికడుతుందన్నారు. బిడ్డ రెండు సంవత ్సరాల వరకు తల్లిపాలు పట్టడం వల్ల మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందనా న్రు. పోషక ఆహారంలోపం రాకుండా ఒబెసిటికి తావ్విక వయసు మీరిన తరువాత చక్కెర వ్యాధి, క్యాన్సర్ వంటి వ్యాధుల నుండి రక్షణ కలిగిస్తుందన్నారు. వర్షాకాలంలో వచ్చే జ్వరాల బారీన నుండి కాపాడుకోవడానికి దోమల నివారణ కొరకు ఫ్రైడేగా ప్రతిఒక్కరు ఆచరించాలని ఇంటి పరసిర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి బాబు తెలిపారు ఈకార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ నాగప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పి నిరీక్షణ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే సంక్షేమపథకాలు సాధ్యం..

**చాగలమర్రి, ఆగష్టు 1, ప్రభాతవార్త ః**



కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని మండల దూదేకుల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు టైలర్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం ముత్యాలపాడు బస్టాండ్ సమీపంలో 211వ బూత్‌లో, పలు కాలనీల్లో కూటమి ప్రభుత్వం అందిస్తున్న రూ.4 వేల పెన్షన్‌ను సచివాలయ సిబ్బందితో కలిసి పంపిణి చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే ప్రజలకు ఎన్నో సంక్షేమపథకాలు అందించారని ఈనెల 2 రైతులకు అన్నదాత సుఖీభవ, ఆగష్టు 15 మహిళలకు ఉచిత బస్సు అమలుచేయనున్నారని తెలిపారు. ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ ఆద్వర ్యంలో ఆళ్లగడ్డలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతునా న్యన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి నాయకులతో ఇంటింటా పెన్షన్ పంపిణి

**నందవరం, ఆగష్టు 1, ప్రభాతవార్త ః**



కూటమి ప్రభుత్వం పెన్షన్లలో భాగంగా భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీ రామకృష్ణ అదేశాల మేరకు నందవర మండలకేంద్రంలో ఇంటింటా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో సచివాలయ అధికారుల వెంట దేశాయ్ నెట్వర్క్ అధినేత, బిజెపి మండల నాయకులు పాల్గొన్నారు. ఈసందర ్బంగా ప్రతినెల 1వతేది లబ్దిదారులకు పెన్షన్ పంపిణి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. అంతేకాక ప్రధానమంత్రి నరేంద్రమోడీ రైతులకు అనేక ప్రభుత్వ పథకాల ద్వారా సువర్ణ అవకాశాలు కల్పిస్తుందని హర్షం వ్యక్తం అందులో భాగంగా నేడు కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు పిఎం కిసాన్ విడుదల చేస్తుందన్నారు. మాజీ సర్పంచ్ రామన్నగౌడ్, వాల్మీకి నాయకులు తోట పాండు, దువ్వల నారాయణ, కె శివ, సుభాన్, అబ్దుల్, షబ్బీర్, చాకలి హనుమంతు, చాకలి వీరేష, తలమారి నాగరాజు, ఆదాం, విక్టర్, సాతార్ల దుబ్బన్న పాల్గొన్నారు

## మాదిగలు రాజకీయంగా ఎదగాలి

**ఆస్పరి, ఆగష్టు 1, ప్రభాతవార్త :**



మాదిగలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని ఎంఎస్పీ జిల్లా ఇంచార్జ్ సుభాష్‌చంద్రబోస్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఎంఎస్పీ మండల ఇన్‌చార్జ్ సంజప్ప ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మాదిగలు తమ పిల్లలను బాగా చదివించుకుంటే మనం అభివృద్ధి చెందినట్టే అన్నారు. అనంతరం ఎంఎస్పీ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా రామాంజనేయులు, వర్కింగ్ ప్రసిడెంట్ పరమేష్, అధికార ప్రతినిధి రంగస్వామి, ఉపాధ్యాక్షులు నాగరాజు, గోవిందరాజులు, పెద్దయ్య, ప్రధాన కార్యదర్శిగా పులికర్ణకర్, కార్యదర్శిలు నరసన్నచ, రామాంజనేయులు, ప్రచార కాఆర్యదర్శి మహానంది, మరో ఐదు మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## 5వ తేదీ నుండి ఆన్‌లైన్ సేవలు నిలిపివేస్తాం..

**– అంగన్వాడీలు**

**నందికొట్కూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త :**



అంగన్వాడీ కేంద్రం నిర్వహణకు ఇచ్చిన పోన్లు పోషణట్రాకర్ బాల సంజీవిని యాప్ అమలుకు సపోర్టు చేయక పోవడం వలన ఈ నెల 5వ తేదీ నుండి ఆన్‌లైన్ వరకు నిలిపి వేస్తున్నామని సిఐటియూ ఆధ్వర్యంలో అంగన్వాడీలు సిడిపివో మంగవల్లికి మెమోరాండం అందజేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియూ పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు మదార్‌బీ,శివలక్ష్మి, ప్రాజెక్టు నాకురాలు కుర్షిదిబీ మాట్లాడుతు లబ్దిదారులకు పోటో క్యాప్సర్ ఓటిపి ఎఫ్ఆర్ఎస్ ద్వారానే సరుకులు పంపిణి చేయాలని పెట్టిన నిభంధనలు అమలు చేయడానికి అనేక ఇబ్బందులు వస్తున్నాయని సరుకులు అన్ని ఒకే సారి రావడంలేదని, నెట్ సిగ్నిల్ లేక పోవడం వలన సర్వర్లు పనిచేయక పోవడం వలన లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారించాలని వారు డిమాండ్ చేశారు. హరిత, సాజిదా, కేజీఅమ్మ, సుబ్బమ్మ పాల్గొన్నారు.

## ఎంఈఓ-I పోస్టులను స్కూల్ అసిస్టెంట్‌లతో భర్తీచేయడంపై నల్లబ్యాడ్జీలతో నిరసన

**చాగలమర్రి, ఆగష్టు 1, ప్రభాతవార్త ః**



ఎంఈఓ-1 పోస్టులన ప్రభుత్వ యాజమాన్య స్కూల్ అసిస్టెంట్‌లతో భర్తీచేయడం పట్ల మండల పిఆర్టీయు ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జిలతో శుక్రవారం నిరసన తెలిపారు. ఈసందర ్బంగా మండల అధ్యక్షులు మౌలాలి మాట్లాడుతూ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దూరు పలు పాఠశాలల్లో ఉన్న పిఆర్టీయు ఉపాధ్యాయులందరు భోజన విరామసమయంలో నిరసన తెలపడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులతో ఏకీకృత సర్వీసు రూల్స్ యొక్క అవశ్యకతను మన ప్రయత్నాలను ఉపాధ్యాయులకు వివరించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు హరినాథ్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, షరీఫ్, సురేష్ బాబు, రాజ్‌కుమార్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొ న్నారు.

## సిపిఐ 24వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**తుగ్గలి, ఆగష్టు 1, ప్రభాతవార్త :**



ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకు కర్నూలులో జరిగే 24వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్ తెలిపారు.. శుక్రవారం స్తానిక పార్టీ కార్యాలయంలో మహాసభల పోష్టర్లను విడుదల చేశారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి నబిరసూల్ మాట్లాడుతు సిపిఐ బడుగు బలహీన వర్గాల కోసం నిత్యం పోరాటం చేస్తుందని అనేక ఉద్యమాలు చేపట్టి భూములు లేని నిరుపేదలు భూములు పంచిన చరిత్ర ఉందని కొనియాడారు. భవిషత్తులో ప్రజా సమస్లపై పోరాటాలు చేస్తుందన్నారు. జిల్లా సమితి సభ్యులు వెంకటేశ్వర్, వీరారెడ్డి, మద్దిలేటి,నరేంద్ర, వినోద్, టైలర్ పీరా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9వ వార్డుకు నాలుగురు అభ్యర్థులు నేమినేషన్..

**– ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుభాన్**

**పగిడ్యాల, ఆగస్టు 1, ప్రభాతవార్త :**

పగిడ్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని 9వ వార్డుకు నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.సుభాన్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గుండెపోగుసాంబ, కాటేపోగు విద్యాసాగర్, మీనుగబాబు, చిన్నఈశ్వరయ్య అభ్యర్థులనుండి నేమినేషన్లు స్వీకరించామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.సుభాన్ తెలిపారు.11,12,13తేదీలలో అభ్యర్థుల నామినేషన్లు పరిశీలిస్తామన్నారు. 14వతేదీన నామినేషన్ల ఉపసంహారణ, ఎన్నికల బరిలోనిలిచిన అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామన్నారు. అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తామనీ 19వతేదీ ఉదయం 7గంటల నుండి 1గంటవరకు పోలింగ్ జరుగుతుందన్నారు. 2గంటల నుండి కౌటింగ్ ఉంటుందనీ పూర్తికాగానే గెలిచిన అభ్యర్థిపేరు ప్రకటించి ఎన్నికైనట్లు ధృవపత్రాన్ని అందజేస్తామనీఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.సుభాన్ తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీకార్యదర్శి ఉపేంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ఉన్నతమైన వ్యక్తిత్వ నిర్మాణంతోనే ఉన్నతమైన సమాజ నిర్మాణం

**: డాక్టర్ మల్లు వేంకట రెడ్డి**

**చిప్పగిరి, ఆగస్టు, 01, ప్రభాతవార్త :**



ఉన్నతమైన వ్యక్తిత్వ నిర్మాణం తోనే ఉన్నతమైన సమాజ నిర్మాణం జరుగు తుందని, అందుకు సమాజంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు సామాజిక చింతన కలిగిన ప్రతి వ్యక్తి కృషిచేయాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో చిప్పగిరి మండలం, బెల్డోన గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్క ృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. జరిగిన ధార్మిక కార్యక్రమంలో వారు ప్రవచించారు. గత మూడు రోజులపాటు ధర్మ ప్రచారకులు జయదేవానంద స్వామి శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై చేసిన ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే నిర్వహించిన భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. గోమాత విశిష్టతతో పాటు శ్రావణ శుక్రవారం విశిష్టతపై వేదపండితులు శివరామకృష్ణ శాస్త్రి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు శ్రీ రామానాథ్ శ్యాస్త్రి గారు శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు మారాతి భీమలింగప్ప, ఆలయ అర్చకులు శ్రీరాములు, సర్పంచ్ సావిత్రి, యం. పెరవలయ్య, డి.గోవిందప్ప, యం.గోవిందన్న, డి. మారెప్ప, కె. శ్రీనివాసులు, కె.నెట్టెప్ప, మల్లిఖార్జున, వెంకటేష్, ఆర్. భీమలింగప్ప, నాగముణి, మల్లీశ్వరి, లావణ్య, భీమలింగమ్మ, వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ మరియు మాజీ సర్పంచ్ మారాతి భీమలింగప్ప భక్తాదులందరికీ ప్రసాద వితరణ చేశారు.

## వితంతువులకు పించన్ల పంపిణి

**ఆస్పరి, ఆగష్టు 1, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని చిన్నహోతూరు గ్రామంలో ఏడు మంది వితంతువులకు నూతనంగా మంజూరు అయిన పెన్షన్లను శుక్రవారం టిడిపి నాయకులు కొంక మధు, వీఆర్వో పులిశేఖర్ పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతు ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఈ నెలలో స్పౌజ్ కేటగిరిలో వచ్చాయని వారు పంపిణి చేశారు. 2019-2024 కాలంలో పించన్లు తీసుకునే మహిళల భర్తలను కోల్పోయిన మహిళలకు కొత్త లబ్దిదారుల జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. కొంగనపల్లి మనోహార్, దానప్ప, కొంక సురేష్, గుర్రం లింగప్ప, తిమ్మప్ప, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదింటి కుటుంబంలో మెరిసిన సిఆర్ విజయలక్ష్మి

**పోలీసు ఉద్యోగం సాధించిన పేదింటి కుసుమ.**

**ఆదోని రూరల్, ఆగస్టు 01, ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలీస్ రిక్రూట్మెంట్ ఫలితాలలో ఆదోని మండలం దణాపురం గ్రామానికి చెందిన పేదింటి కుసుమ సి,ఆర్ జయలక్ష్మి పరీక్షఫలితాలలో పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికై విజయం సాధించి గ్రామానికి గౌరవం తీసుకొచ్చింది. శుక్రవారం మంగళగిరిలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి వనిత, డీజీపీ హరీష్ గుప్తా విడుదల చేసిన ఫలితాలలో జయలక్ష్మి 130 మార్కులు సాధించి సివిల్ కానిస్టేబుల్ కు ఎంపికైంది గ్రామంలో వారి తల్లిదండ్రులు సాధారణ కూలీ కుటుంబానికి చెందినవారు. తండ్రి సి.ఆర్. షణ్ముఖ, తల్లి సి.ఆర్. మంగమ్మ. కుటుంబంలో ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లలో జయలక్ష్మి చిన్నదైనప్పటికీ పట్టుదలతో కష్టపడి చదివి ఈ ఘనత సాధించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన జయలక్ష్మి ,రాష్ట్ర ప్రభుత్వ నోటిఫికేషన్‌కు అనుగుణంగా నిర్వహించిన నియామక పరీక్షల్లో మెరిసింది.ఎంపికపై కుటుంబ సభ్యులు, బంధువులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ముఖ్యంగా ధనాపురం గ్రామ టిడిపి సీనియర్ నాయకులు ఎస్ఎంసి చైర్మన్ సి ఆర్ రాఘవేంద్ర ఆనందం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులు స్వీట్లు తినిపిస్తూ హర్షం వ్యక్తం చేశారు. విజయం సాధించిన జయలక్ష్మి గ్రామంలోని పలువురు యువతకు ఆమె ఆదర్శంగా నిలిచింది.

## సీఎం చంద్రబాబుతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

**– నేడే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు**

**– ఏపీఎస్ ఆర్టీసీ రీజినల్ బోర్డు రాయలసీమ జోనల్ చైర్మన్ పూల నాగరాజు**

**ఆలూరు, ఆగస్టు01, ప్రభాతవార్త;**



రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడితోనే సాధ్యమని ఏపీఎస్ ఆర్టీసీ రీజినల్ బోర్డు రాయలసీమ జోనల్ చైర్మన్, ఆలూరు నియోజకవర్గ అబ్జర్వర్ పూల నాగరాజు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని హత్తిబెలగల్ గ్రామంలో ఆయన పర్యటించారు. పింఛన్‌దారులకు పింఛన్లను పంపిణీ చేసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేసిందన్నారు. అలాగే ఆగస్టు నెలలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. శనివారం రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తారన్నారు. రాష్ట్ర రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగించిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపంచే నాయకుడు సీఎం చంద్రబాబునాయుడేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ అశోక్‌యాదవ్, హొళగుంద టీడీపీ నాయకుడు విష్ణువర్ధన్, మండల టీడీపీ సీనియర్ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

**నందికొట్కూరు, ఆగష్టు 1, ప్రభాతవార్త :**



తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఐసిడిఎస్ సి.డి.పి.ఓ.మంగవల్లీ తెలిపారు. శుక్రవారం ప్రపంచ తల్లిపాల వార్సోవాలు ఈ నెల 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించే కార క్రమంలో భాగంగా స్తానిక ఐసిడిఎస్ కార్యాలయం నుండి జైకిసాన్ పార్కు వరకు నిర్వహించే ర్యాలీని సిడిపివో మంగవల్లీ, కమీషనర్ ఎస్.బేబి, తహాసిల్దార్ బి.శ్రీనువాసులు, ఎంపిడివో సుబ్రమణ్యంశర్మ ప్రారంభించారు. అనంతరం జరిగిన సదస్సులో సిడిపివో మాట్లాడుతు మాట్లాడుతు తల్లి పాలు బిడ్డకు హక్కు, తొలి టీకా జీవితానికి ఎంతో ముఖ్యమని, ఆరోగ్య భవితకు బలమైన పునాది అన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టించాలి, తల్లి పాలు బిడ్డకు వ్యాయధి నిరోధక శక్తిని ఇస్తుందని, బిడ్డకు ఆరు నెలలు నిండే దాకా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆమె సూచించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతు తల్లి పాల యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ దీనిని అంగన్వాడీలు తల్లుల దృష్టికి తీసుకెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఆశీర్వాదమ్మ, వెంకటేశ్వరమ్మ, అనురాద, వరలక్ష్మి, శేషమ్మ, రేణుక, లలిత ప్రభావతి, హేమలత, నిర్మలమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: పద్మావతి

**నంద్యాల, అగస్టు 1,ప్రభాతవార్తప్రతినిధి**

కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో ఉదయం జరిగినటువంటి బాలల సమస్యలు, విద్యాహక్కు చట్టం 2009 , బాలల న్యాయ చట్టం 2015, ఫోక్సో చట్టం 2012 మరియు బాలల హక్కుల చట్టం 2005 పై జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి విద్యాశాఖఅధికారులు, ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి , స్త్రీ సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు శ్రీమతి బి.పద్మావతి గారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ , గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ , ప్రైవేట్, గవర్నమెంట్ స్కూల్ హెడ్మాస్టర్లు, మండల విద్యాధికారులు, గవర్నమెంట్ ప్రైవేట్ ఇంటర్మీడియట్ కాలేజీలు యాజమాన్యాలు పాల్గొన్నారు. శ్రీమతి పద్మావతి గారు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ , ప్రైవేట్ స్కూళ్లలో ప్రహరీ క్లబ్బులు, చిల్డ్రన్స్ కమిటీలు , కంప్లైంట్ బాక్సు, ఈగల్ క్లబ్స్,




ఆంటీ ర్యాగింగ్ కమిటీస్ , ప్రొటెక్షన్ కమిటీ, యువ, శక్తి కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 1986లో బాలల హక్కుల కోసం 188 దేశాలు సభ్య దేశాలు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో డిక్లరేషన్ ఆమోదించారు. అందులో మన భారతదేశం కూడా పిల్లల హక్కులకు భంగం వాటిల్లకుండా , వారి పరిరక్షణ, శ్రేయస్సు , భద్రత రక్షణ సంరక్షణను కాపాడుతామని గేవిదిళిది డిక్లరేషన్ ఆమోదించడం జరిగింది మొట్టమొదటిగా 2000 సంవత్సరంలో బాలల న్యాయ చట్ట అమల్లోకి రావడం అయినది. ఈ చట్ట ప్రకారం 18 సంవత్స రాల లోపు బాల బాలికల హక్కుల పరిరక్షణకు మరియురక్షణ సంరక్షణకు ప్రభుత్వ సంస్థలు , ప్రైవేట్ సంస్థలు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే జిల్లాలోని అనాధ పిల్లలు తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు శ్రీమతి బి.పద్మావతి గారు మాట్లాడుతూ ఫోక్సో బాధితులకు హాస్పిటల్లో ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు కట్టడి చేయడం ప్రతి ఒక్కరు బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఈ కార్యక్రమంలో అదనపు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ , డీఈవో , స్త్రీ శిశు సంక్షేమ సాధికారత అధికారిని శ్రీమతి లీలావతి దేవి, స్వప్న ప్రియదర్శిని, సోషల్ వెల్ఫేర్ డిడి చింతామణి , దిదిశివీ లు పాల్గొన్నారు.

# నియోజకవర్గం సమస్యలపై మంత్రి నారా లోకేష్‌తో ఎంఎల్ఏ బుడ్డా

**: విద్యా, చెంచు గిరిజన అభివృద్ధి, సమస్యలపై మంత్రితో బేటి**
**: నియోజకవర్గ అభివృద్ధి చేసేందుకు అన్ని విదాలుగా కృషి**
**: ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో అభివృద్ధి సాద్యం**

**ఆత్మకూరు,ఆగష్టు01,ప్రభాతవార్త:**

శ్రీశైలం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ, ఐటి, హెచ్ఆర్డి, ఆర్టిజిశాఖ మంత్రి నారా లోకేష్‌ను శుక్రవారం అమరావతిలోని ఉండవల్లి లో మంత్రి స్వగృహంలో శ్రీశైలం నియోజక వర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మర్యాద పూర్వకంగా బేటి అయ్యారు. ఈ సందర్బంగా శ్రీశైలం మండలంలో శిథిలావ స్థకు చేరిన ప్రభుత్వ బిసి హాస్టల్, ఐటిఐ కళాశాలలు, హాస్టల్ వసతి బోజనశాల తరగతి గదుల మరమ్మత్తులు మౌళిక వసతుల కల్పిన అంతర్గత రహాదారుల నిర్మాణం, త్రాగునీటి సదుపాయంతో పాటు నియోజకవర్గంలోని యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ ఆనాడు ఇచ్చిన హామీలు ప్రతి చెంచు కుటుంబానికి ఇళ్ళు నిర్మించి అందించే అంశం మంత్రి నారా లోకేష్ దృష్టికి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో సంక్షేమం అభివృద్ధిపై ప్రత్యేక చొరవ తీసుకుంటూ నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించే దిశగా ఎంఎల్ఏ ముందుకు వెళ్తున్నారు. శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ధి ఎంఎల్ఏతోనే సాద్యమవుతుంది. నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలపై రాష్ట్ర మంత్రి నారాలోకేష్‌తో చర్చించడంపై



సానుకూలంగా మంత్రి స్పందించారు. ఎంఎల్ఏ వెంటా శ్రీశైలం నియోజకవర్గం టిడిపి నాయకులు యుగందర్‌రెడ్డి ఉన్నారు.

# తప్పుచేస్తే ఏవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందే





**కొలిమిగుండ్ల, ఆగష్టు 1, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలో గత బుధవారం శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ పున:ప్రతిష్ఠోత్స వాల సందర ్భంగా విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కాన్స్టేబుల్‌పై మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సమీప బంధువు బీసీ మదనభూపాల్‌రెడ్డి చేయిచేసుకున్న విషయం విధితమే. విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌పై చేయిచేసుకోవడం తన బంధువైనా తమ్ముడైనా ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు జరగడానికి ఏమాత్రం తావు లేదన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తి తమ తమ్ముడైనా మరేవరైనా తప్పుచేసిన వ్యక్తిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిందేనని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**: ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో అవగాహన**



**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు ఒకటి ప్రభాతవార్త :**

ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, కర్నూలులో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. పద్మావతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంవత్సరం వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం "స్తనపానానికి ప్రాధాన్యత ఇవ్వండి – స్థిరమైన మద్దతు వ్యవస్థలను నిర్మించండి" అని ఆమె తెలిపారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారని వివరించారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యార్థినులకు తల్లిపాల ప్రాధాన్యం, వారోత్సవాల ఉద్దేశ్యం గురించి అవగాహన కల్పించారు. సమాజంలో మరియు ఆసుపత్రుల్లో తల్లులకు ఈ విషయం ఎలా తెలియజేయాలో కూడా వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రసూతి విభాగంలోని అవుట్‌పేషెంట్ విభాగంలో నాటికల ద్వారా తల్లులకు తల్లిపాల ప్రాధాన్యం వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విభాగాధిపతులు, నర్సింగ్ కళాశాల సిబ్బంది, ఎంఎస్సీ (ఓ), బీఎస్సీ (ఓ) విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పేదవాడి కళ్ళలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**నందికొట్కూరు,ఆగష్టు 1,ప్రభాతవార్త:**

పేదవాడి కళ్ళలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగా 1వ తేదీ ఉదయమే పించన్ల పంపిణి అని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని 5వ సచివాలయం పరిధిలో లబ్దిదారులకు పించన్లను పంపిణి చేశారు. అనంతరం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా ద్వారా భర్త మృతిచెందిన మహిళలకు నూతనంగా మంజూరు అయిన స్పౌజ్ పించన్లను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ కార ్రమంలో గ్రామ సర్పంచ్ చిన్న నాగలక్ష్మయ్య, మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, స్తానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భోజనశాల ఏర్పాటు చేయడాన్ని అందరు అదర్శంగా తీసుకోవాలి

**నందికొట్కూరు,ఆగష్టు1, ప్రభాతవార్త:**



పాఠశాలలలో విద్యార్థులు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా దాతలతో సహాకారంతో నిర్మించిన భోజన శాలను సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నగర్‌లోని మండల ప్రాథమిక పాఠశాలలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చెంచిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన భార్య లక్ష్మిదేవి, కుమారుడు ప్రభాకర్‌రెడ్డి, రూ. 2.50 లక్షలు, శశికళ రూ.50 వేలు, ఇతర దాతల సహాకారంతో దాదాపు రూ.4లక్షలతో నిర్మించిన భోజనశాలను ప్రారంభించిన బైరెడ్డి మాట్లాడుతు పాఠశాలలో ఇంత చక్కగా భోజనశాల ఏర్పాటు చేయడం హార్షణీయని దీనిని ఆదర్శంగా తీసుకొని అన్ని పాఠశాలలో ఇలాంటి శాలలు ఏర్పాటుకు అందరు కృషి చేయాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి మధ్యాహ్న భోజన పథకం వలన పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగ కరమని,అందుకు తగ్గట్టు ఇలాంటి భోజన శాలలు ఎంతో అవస రమని ఆయన తెలిపారు. అనంతరం బైరెడ్డి దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.వో.రామిరెడ్డి, పగిడ్యాల ఎంఈవో సుభాన్, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్ చాంద్‌బాష, దాతలు రంగారెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, స్వాములు, మహబూబ్‌బాష,రజని,మల్లికార్జునరెడ్డి, భాస్కర్‌నాయుడు, మణి కంఠ, ప్రధానోపాధ్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# పించను పంపిణీలో లబ్దిదారుల కళ్లలో ఆనందం : మంత్రి ఫరూక్

**నంద్యాల, అగస్టు 1,ప్రభాతవార్త ప్రతినిధి :**

మా ప్రభుత్వం వృద్దులకు, వికలాంగులకు ,దివ్యాంగులకు పించను పంపిణీ చేస్తుండగా వారి కళ్లల్లో అనందనరము చేశామని రాష్ట్ర న్యాయ, ముస్లీంసంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్,పార్టి రాష్ట్ర పరిశీలకు, రాష్ట్ర అదికార ప్రతినిధి అలం నరసా నాయుడులు అన్నారు. శుక్రవారంరాష్ట్ర వ్యాప్తంగా పించనుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అందులో బాగంగా నంద్యాలనియోజక వర్గంలోని అయ్యలూరు గ్రామంలో రాష్ట్ర పరిశీలకులు, అలంనరసనాయుడుతో కలిసి మంత్రిఒ యన్‌యండి ఫరూక్ పించనులను పంపిణీ చేశారు. ఈసందర్బముగా మంత్రి ,పరిశీలకులు మాట్లాడుతూ పించనులు పంపిణీ చేయుచున్నపుడు లబ్దిదారుల కళ్లలో అనందనము కనిపించిందన్నారు. 200



రూపాయలున్న పించను 1000చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. అదే విదముగా రూ 1000ఉన్న పించను రూఐ 2000లకు పెంచారని చెప్పారు. గత ప్రభుత్వం రూ 2000ను రూ 3000లకు పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్‌జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పారని ఏటా 250పెంచుతూ ప్రజలను నమ్మలకు ద్రోహము చేశారని నేడు మా అదినేత ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చెప్పిన మాట ప్రకారము రూ 3000లను రూ 4000లకు పెంచుతూ అదే విదముగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 ప్రకారము మొత్తం కలిపి 7000లుఅందించిన ఘనత కూటమి ప్రభుత్వంనకు దక్కిందన్నారు. అది కూడా అదికారము చేపట్టినమొదటి నెలలోనే పంపినీ చేవామన్నారు.అలాగే నంద్యాల పించను పొందుతూ భర్త చనిపోయిన వారికి ఈ రోజు వారి బార్యలకు నూతన పించనులు పంపిణీచేయడము జరిగిందన్నారు. అలాగే నంద్యాలలో అన్ని వార్డుల్లో అన్నిగ్రామాల్లో ఈకార్యక్రమం తెలుగు దేశం నాయకులు చేపట్టారని చెప్పారు.

# ఫైనాన్షియర్ ఇంట్లో.. సోదాలు

**- డీయస్పీ ఆదేశాల మేరకు సోదాలు చేసిన సీఐ, పోలీసులు**

**ఆదోనిటౌన్, ఆగష్టు01, ప్రభాతవార్త;**

ఆదోని పట్టణంలోని టీజీఎల్ కాలనీలో నివాస ముంటున్న యోగేష్ అనే ఫైనాన్షియర్ ఇంట్లో శుక్రవారం త్రీటౌన్ పోలీసులు సోదాలు చేశారు. త్రీటౌన్ సీఐ రామలింగమయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సా ్థనిక సాయిబాబానగర్‌కు చెందిన బసవరాజుకు మండిగిరి పరిధిలో 3 ఎకరాల భూమి ఉంది. ఆయన అవసరాలకు స్థానిక టీజీఎల్ కాలనీలో నివాసముంటున్న సురేష్శివలాల్ ఫైనాన్షియర్‌తో మూడు ఎకరాలు పెట్టి మార్ట్‌గేజ్ చేసి 2019 సంవత్సరంలో రూ.1.80 కోట్లు రుణఠ తీసుకున్నాడు. గత ఆరు నెల క్రితం సురేష్ శివలాల్ మృతిచెందాడు. బసవరాజు తన పొలాన్ని విడిపించుకోవడానికి సురేష్ శివలాల్ దగ్గరికి వెళ్తే ఆయన చనిపోయాడని, సురేష్‌శివలాల్ కుమారుడు యోగేష్ తెలిపారు. తన పొలాన్ని మీ తండ్రి వద్ద మార్ట్‌గేజ్ చేశానని, తీసున్న రుణాన్ని చెల్లిస్తానని, తన పొలాన్ని తనకు ఇవ్వాలని బసవరాజు తెలిపాడు. దీంతో యోగేష్ తన తండ్రికి మీరు అప్పుడే అమ్మేశారు కదా మార్ట్‌గేజ్ అని ఎలా అంటారని మాటామాటా పెరిగి యోగేష్ బసవరాజుపై దాడి చేసినట్లు సీఐ తెలిపారు. దీంతో వెంటనే ఈ యేడాది జూన్ 3వ తేదీన త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో బసవరాజు ఫిర్యాదు చేశాడని తెలిపారు. బసవరాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామన్నారు. యోగేష్ అనే ఫైనాన్షియర్ అనుమతి లేకుండా ఎక్కువ డబ్బుతో ఫైనాన్స నడుపుతూ వారి అవసరాల నిమిత ం భూమిగానీ, ప్లాట్లు గానీ, ఇళ్లు గానీ సేల్ డీడ్ చేసుకుంటున్నాని తెలిపారు. పెద్ద మొత్తంలో డబ్బుతో అనుమతి లేకుండా రుణాలు ఇస్తున్నట్లు విచారణలో



తేలిందన్నారు. ఈ మేరకు బసవరాజు అనే వ్యక్తి మూడు ఎకరాలను మార్గ్ఏజ్ చేసుకుని సేల్‌డీడ్‌గా మార్చుకున్నాడని తెలిపారు. తాను మార్ట్‌గేజ్ చేస్తే సేల్‌డీడ్ అని ఎలా చేసుకుంటారని యోగేష్‌ను నిలదీయడంతో మాటామాటా పెరిగి ఆయనై దాడి జరిగిందన్నారు. శుక్రవారం డీయస్పీ హేమలత అనుమతితో యోగేష్ ఇంట్లో సెర్చ్ వారెంట్ చేసినట్లు సీఐ తెఇలపారు. యోగేష్ ఇంట్లో రిజిస్ట్రేషన్ పత్రాలు, డాక్యుమెంట్లను సీఐతో పాటు ఎస్ఐ రామస్వామి, పోలీసు సిబ్బంది తనఖీలు చేపట్టారు. తదుపరి విషయాలను మరలా వెల్లడిస్తామని సీఐ తెలిపారు.

# ఇంటింటి పింఛన్.. ప్రభుత్వ ఆశయం నిర్వీర్యం



**- పెన్షన్‌పై పెత్తనం నాయకుల ఇంటి దగ్గర పంపిణి**

**నందవరం, ఆగష్టు 1, ప్రభాతవార్తః**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరో క్షణమే నిరుపేద వృద్దాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లకు సూపర్ సిక్స్ పథకాలో ్ల భాగంగా తొలి సంతకం చేపట్టి మూడు నెలల్లో పింఛన్‌తో పాటు ఆ నెల నాలుగువేలు కలుపుకొని మొత్తం రూ.7 వేలు లబ్దిదారులకు అందించడం విధితమే. అప్పటి నుండి ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కోణిదేల పవన్‌కళ్యాణ్ అదేశాల ప్రకారం ప్రతినెల 1న అధికారులు లబ్దిదారుల ఇంటివద్దకు వెళ్లి పెన్షన్‌పంపిణి కార్యక్రమం చేపట్టాలని కూటమి ప్రభుత్వం సచివాలయ అధికారులకు అదేశాలు జారీచేసింది. ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతిఒక్కరికి పెన్షన్ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఈనెలలో నందవరం మండలంలో పెన్షన్ అర్హత గల లబ్దిదారులకు సుమారు 117 నూతన పెన్షన్‌లకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.ప్రభుత ్వ ఆశయాలకు విరుద్దంగా నందవరం మండలం టి సోమలగూడురు గ్రామంలో అధికార పార్టీ నాయకులు ఆ గ్రామానికి 5 నూతన పెన్షన్లు వచ్చిన సందర ్భంగా తమ ఇంటివద్దకు పెన్షన లబ్దిదారులను రప్పించుకొని పెన్షన్ పంపిణి చేస్తు ప్రభుత్వ అదేశాలను నిర్వీర్యం చేశారు. ప్రభుత్వ అదికారులు పెన్షన్ కార్యక్రమానికి వెళ్లినా అధికార పార్టీల నాయకులనే అహంతో వారి యొక్క అజమాయిషితో లబ్దిదారుల పెన్షన్‌లపై పెత్తనం చేలాయిస్తున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం తొలి అడుగుల సుపరిపాలన అందిస్తున్న క్రమంలో ప్రతిపక్షంలో వైకాపా ఎక్కడికక్కడ కూటమిపై దుమ్మెత్తేపోస్తుంది. కూటమి ప్రభుత్వం ప్రతిపక్షపార్టీకి ఎక్కడ విషబిందువులకు తావు ఇవ్వకుండా రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమంలో దూసుకెళ్తుంటే టి సోమలగూడూరు నాయకుల నిర్లక్ష్యం వల్ల అటు కూటమి ప్రభుత్వానికి సా ్థనిక ఎమ్మెల్యేకు చెడ్డపేరు తెచ్చిపెడతారని ప్రజలు చర్చించుకుంటున్నారు, ఇప్పటికైనా గ్రామ నాయకుల తీరు మార్చుకొని ప్రభుత్వ అదేశాలను అనుసరించాలని ప్రజలు కోరుతున్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

**: నూతన పింఛన్లను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి**

**పెద్దకడబూరు ఆగస్టు 1 ప్రభాతవార్త :**

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి జనసేన నాయకులు జిలకర గణేష్ లు అన్నారు శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడ బూరులో నూతనంగా మంజూరైన పెన్షన్లను ఎంపీడీవో ప్రభావతి తో కలిసి పంపిణీ చేశారు గ్రామంలో లబ్ధిదారులకు ఇల్లుకెళ్లి పెన్షన్లను అందించారు రెండో వార్డులో నీటి సౌకర్యం కల్పించాలని మహిళలు రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు చాలా రోజులుగా నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని కనీసం తమ వార్డులో తాగడానికి కూడా బిందెడు నీళ్ల దొరకడం లేదని పక్క వార్డుకు వెళ్లి నీళ్ల తెచ్చుకోవలసిన దుస్థితి నెలపొందన్నారు ఎంతమంది నాయకులకు చెప్పినా తమ సమస్యను ఎందుకు పట్టించుకోరు అని ప్రశ్నించారు అధికారులతో మాట్లాడి రెండవ వార్డ్ కు నీటి సమస్య పరిష్కరిస్తానని రాఘవేంద్ర రెడ్డి మహిళలకు హామీ ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే పేదల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతినెల 1వ తేదీనే వాళ్ళ ఇంటి దగ్గరికి వెళ్లే పెన్షన్లను అందిస్తున్నామన్నారు వచ్చే నాలుగేళ్లలో కూడా పేదల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు త్వరలోనే మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యము కల్పిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బొగ్గుల ఏసేపు హనుమంత రెడ్డి సొసైటీ చైర్మన్



మీసేవ ఆంజనేయులు కందనాతి నరసప్ప విజయ్ కుమార్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు అలాగే కంబదహాల్ లో టిడిపి సీనియర్ నాయకులు మునెప్ప యువ నాయకుడు మురళి కృష్ణ చిన్న తుంబలం లో వీరేష్ గౌడ్ చిన్నకడబూరులో ఎంజి నరసన్న కలగట్ల లక్ష్మన్న గవిగట్టు లో హనుమంతు బంగారయ్య ఈరన్న హెచ్ మురవని లో సత్య గౌడ్ రామలింగ నరసయ్య నూతన పింఛన్లు పంపించేశారు కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తండ్రి కీ.శే.బీసీ గుర్రెడ్డి జ్ఞాపకార్థం అంధులకు పింఛన్లు

**బనగానపల్లె రూరల్, ఆగష్టు 01, ప్రభాతవార్త:**

ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికామ్ అడ్వైజరీ మెంబెర్, అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు, బనగానపల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తమ తండ్రి కీ.శే. బీసీ గుర్రెడ్డి జ్ఞాపకార్థం అంధులకు పెన్షన్లు పంపిణీ చేపట్టడం జరుగుతుంది. గడిచిన 16 సంవత్సరాల నుండి ప్రతినెల 1వ తేదీన అంధులకు మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తమ సొంత నిధులతో పెన్షన్ పంపిణీ చేపట్టి వారికీ మానసిక ధైర్యాన్ని కల్పిస్తున్నారు. గత 16 సంవత్సరాలుగా అంచలంచెలుగా పెన్షన్ పెంచుతూ రూ 500 నగదును 165 మంది అంధులకు ప్రతినెల అందజేయడం జరుగుతుంది. శుక్రవారం నాడు 160 మంది అంధులకు రూ 80 వేల నగదును బీసీ రాజారెడ్డి సొంత నిధులతో అందజేశారు.ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ 100 శాతం అంధులై ఉన్నవారికి పెన్షన్ ప్రతినెల అందించడం జరుగుతుందని, మరి కొంతమంది అంధులను గుర్తించి పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.100 శాతం అంధులు గా ఉన్నవారు, ఎవరైనా ఉంటే 9441761780 గల నెంబర్ను సంప్రదించాలని బీసీ రాజారెడ్డి ఆకాంక్షించారు. సమాజంలో అంధులు మానసిక ఒత్తిడికి గురికాకుండా మనోధైర్యంగా



ముందుకు వెళ్లాలని బీసీ రాజారెడ్డి కోరారు. నేటి ఆధునిక ప్రపంచంలో ఎంతోమంది యువత మంచి విద్యాబుద్ధులు అభ్యసించి ఐఏఎస్ ఉద్యోగాలతో పాటు పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలుగా ఎదగారని, అంధులు మనోధైర్యాన్ని కోల్పోకుండా ముందుకు సాగాలని ఆయన కోరారు. అంధులను చులకనగా చూడకుండా వారిని ప్రోత్సహించాలని బీసీ రాజారెడ్డి ఆకాంక్షిచారు.

# పింఛన్ పేదలకు ఎంతో ఆసరా..

**: ఆదోని నియోజకవర్గం లో 500 కొత్త పెన్షన్లు.**



**ఆదోని రూరల్ ఆగస్టు 1 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఆదరణ పథకంలోని భాగంగా పేద మరియు అర్హతులైన వృద్ధులు వికలాంగులు తదితరులకు కొత్త పెన్షన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నైపద్యంలో తాజాగా అర్హత సాధించిన లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ శుక్రవారం నుండి ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నాగమ్మ అనే మహిళ కు కొత్త పింఛన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర టిడిపి కార్యనిర్వక కార్యదర్శి మరి ఆదోని మాజీ టిడిపి ఇంఛార్జి గుడిసె ఆది కృష్ణమ్మ... పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంలో బిజెపి నాయకులు విట్టా రమేష్, మధుసూదన్ శర్మ, టిడిపి సీనియర్ నాయకులు బుద్ధారెడ్డి, మాజీ ఎక్స్ ఎంపీపీ మురళి , మండగిరి బాబురావు , శ్రీనివాస్ చౌదరి మైనార్టీ నాయకులు శాదిక్ వలి, నాగేంద్ర,దేవేంద్ర, నాయక్ ప్రకాష్ నగేష్ తదితరులు పాల్గొనడం జరిగింది. గ్రామ పంచాయతీ పరిధిలో బామ్మ గారికి నూతన పెన్షన్ రు 6,000 అమలు కావడంతో పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మరియు పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ శీన గారు మరియు సచివాలయ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆదెప్ప టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు కలిసి ఈరోజు బామ్మ గారికి నూతన పెన్షన్ అందజేశారు.

# పిజిఆర్ఎస్ సమస్యలను పరిష్కరిస్తాం

**– ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**




**పాములపాడు రూరల్, ఆగష్టు 1, ప్రభాతవార్తః**

పిజిఆర్ఎస్ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్యఅన్నారు. శుక్రవారం పాములపాడు ఎంపీడిఓ కార్యాలయం నందు ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈకార్యక్రమానికి వచ్చిన వినతులన్నింటిని త్వరగతిన పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ చంద్రశేఖర్, టిడిపి నాయకులు వెంకటేశ్వర్‌రావు, గోవిందు, రామస్వామి, మధుసూధన్‌రావు, వెంకటేశ్వర్‌రెడ్డి, రాము చౌదరి, వివిధ గ్రామాల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# రూ.25 కోట్లతో అహోబిలం అభివృద్ధి

**– ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**



**ఆళ్లగడ్డ, ఆగష్టు 1, ప్రభాతవార్తః**

రూ.25 కోట్లతో అహోబిలం అభివృద్ధి కోసం స్వదేశీ దర్శన్ స్కీం కింద గండికోటలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం శిలాపలకాన్ని ప్రారంభించారని ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖీలప్రియ, టిడిపి నాయకులు పాల్గొన్నారు

# మైనర్ బాలికపై అత్యాచారఘటన..!

**– కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**రుద్రవరం, ఆగష్టు 1, ప్రభాతవార్తః**



మండలంలోని మంద లూరు గ్రామంలో మైనర్ బాలికపై ప్రభుకుమార్ అనే వ్యక్తి అత్యాచారం చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మందలూరు గ్రామానికి చెందిన ప్రభుకుమార్ అనే వ్యక్తి మైనర్ బాలికకు వరుసకు బాబాయ్ అయిన వ్యక్తి కూలీపనుల నిమిత్తం గ్రామంలోని పలువురిని వేర్వేరు ప్రాంతాలకు తీసుకెళ్లేవాడు ఇదేతరుణంలో 8వ తరగతి చదువుతున్న 13 సంవత ్సరాలు గల ఆ బాలికలను వేర్వేరు పాంత్రాలకు కూలీ పనుల నిమిత్తం తీసుకెళ్లి అఘాయిత్యం చేసినట్లు మైనర్ బాలిక ఆ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో వెంటనే బాలిక తల్లిదండ్రులు రుద్రవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ప్రస్తుతం బాలిక ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున ్నట్లు సమాచారం.